

2లో...

## ముక్కోటి వేడుకలకు మంత్రి పువ్వాడకు ఆహ్వానం

భద్రాచలం ప్రభాతవార్త:
భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి సన్నిధిలో డిసెంబర్ 23 నుంచి జనవరి 12 వరకు జరిగే వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలతో పాటుగా జనవరి 1, 2వ తేదీల్లో జరగబోయే ముఖ్య ఘట్టమైన తెప్పోత్సవం, ఉత్తరద్వారా దర్శన వేడుకలకు


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
సోమవారం 12, డిసెంబర్ 2022 16 పేజీలు


విద్యార్థుల కడుపు నింపుతున్న కార్మికులు

అప్పులు తెచ్చి వంట చేస్తున్న దుస్థితి



2 లో..

# బిల్లులు రాక.. అవస్థలు

మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నారు. విద్యార్థుల కడుపు నింప డానికి కార్మికులు కిరాణా సరుకుల కోసం నానా తంటాలు పడుతున్నారు. మెడలో నగలమ్మి, అప్పులు చేసి కిరాణా సామాన్లు తెచ్చి విద్యార్థులకు ఏ లోటూ లేకుండా భోజనం వండి పెడుతున్నారు. ప్రభుత్వం నుంచి 8 నెల లుగా బిల్లులు రాక గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. మధ్యాహ్న భోజన కార్మి కుల కు కనీస గౌరవ వేతనం ప్రభుత్వం రూ. వెయ్యి ఇస్తుంది. ఆరు నెలల క్రితం ప్రభు త్వం 3 వేల రూపాయలు జీతం పెంచినా ఇంతవరకు కార్మికులకు అందలేదు.

విద్యావిభాగం ఖమ్మం, ప్రభాతవార్త

ఆందోళనలో మధ్యాహ్న భోజన కార్మికులు



ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు..

# ఎంసెట్ శిక్షణ

ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ

2లో...



కొత్తగూడెం, ప్రభాతవార్త
ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువ శాతం మంది పేద విద్యార్థులు చదువుకుం టున్నారు. ప్రైవేట్ కళాశాలల్లో చేరి ఫీజులు చెల్లించే ఆర్థిక స్థోమత లేక ప్రభుత్వ కళాశాలల పట్ల మొగ్గు చూపుతారు. ఇంటర్ బోర్డు కూడా ప్రతి ఏటా వినూత్న పద్దతుల అమలుకు శ్రీకారం చుడుతూ విద్యార్థుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తుంది. ప్రతి ఏటా కొన్ని కొత్త కోర్సులను కూడా ప్రవేశపెడుతుంది. ప్రధానంగా వృత్తి విద్యా కోర్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇంటర్ బోర్డు మరో



అడుగు ముందుకేసి 2022-23 విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులకు ఎంసెట్‌లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. మూడు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేయడంతో సైన్స్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులర్ తరగతుల

## మావోయిస్టు పార్టీది ముగిసిన అధ్యాయం : ఎస్పీ



16లో...

# అమ్మో.. యాసంగి

8లో...

భారీగా పెరిగిన పెట్టుబడులు
రెట్టింపైన యంత్రాల ధర,కూలీల ఖర్చు
ఆర్థిక సమస్యలో అన్నదాతలు



భాజపా టేకులపల్లి మండల అధ్యక్షుని కుమారుని

# దారుణ హత్య

3లో...



- ఆర్థిక లావాదేవీలే కారణమని సమాచారం
- గొంతుక, చేతులు, కాళ్లను కోసి హత్య
- పంచాయతీ కార్యాలయం ఆవరణలో మృతదేహం

# బిల్లులు రాక అవస్థలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కడుపు నింపుతున్న మధ్యాహ్న భోజనం కార్మికులు బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు. విద్యార్థుల కడుపు నింపడానికి కిరాణా సరుకుల కోసం నానా తంటాలు పడుతున్నారు. మెడలో ఉన్న వస్తువులన్నీ అమ్మి, అప్పులు చేసి కిరాణా సామాన్లు తెచ్చి విద్యార్థులకు ఏలోటు లేకుండా భోజనం వండి పెడుతున్నారు. ప్రభుత్వం నుంచి 8 నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు రాక గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కార్మికులకు కనీస గౌరవ వేతనం ప్రభుత్వం వెయ్యి రూపాయలు ఇస్తుంది. ఆరు నెలల క్రితం 3 వేల రూపాయలు జీతం పెంచినా ఇంతవరకు కార్మికులకు అందలేదు. 9, 10వ తరగతి విద్యార్థులకు ఒక్కరికి భోజనం ఖర్చు రూ.9.40 పైసలు, ఒక గుడ్డు రూ.2 రూపాయల 50 పైసలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. కార్మికులు విద్యార్థులకు దినం తప్పించే దినం గుడ్డు ఇస్తున్నారు. 9, 10 తరగతి విద్యార్థుల బిల్లులు రాలేదని కార్మికులు అంటున్నారు. 600లు విద్యార్థులు ఉన్న స్కూల్లో కార్మికులకు ప్రతినెలా సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుంది. 9, 10 విద్యార్థుల భోజనం బిల్లులు సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు రావాల్సి ఉందని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని మా బతుకులు బయట కిరాణా షాప్ యజమానులు ఉద్దెర ఇవ్వడం లేదని వాపోతున్నారు. పేద విదానయర్థుల కడుపు నింపుతున్న మమ్మల్ని బిల్లులు విడుదల చేసి ఆదుకోవాలని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బిల్లులు వెంటనే మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

## బొడ్రాయిపండుగ మహోత్సవంలో మంత్రి దయాకర్‌రావు



**కొడకండ్ల, డిసెంబరు11 ప్రభాతవార్త :** మండలంలోని మొండ్రాయి గ్రామంలో గ్రామస్తులంతా కలిసి ఘనంగా నిర్వహించుకుంటున్న బొడ్రాయి పునఃప్రతిష్ఠ మహోత్సవానికి ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై గ్రామప్రజలకు శుభాకాంక్షలు తెలిపి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. బొడ్రాయి పండుగకు మంత్రి హాజరుకావడంతో కోలాటాలతో అమ్మవారి బోనాలతో ఘనంగా మంత్రికి గ్రామస్థులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి బోనం ఎత్తుకుని బొడ్రాయి వద్దకు మహిళలతో కలిసివెళ్లారు. అనంతరం కాలినడకన ఊరు చివరిలో ఉన్న దుర్గామాత గుడివరకు గ్రామస్థులతో కలిసివెళ్లి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బొడ్రాయిని తీర్ధి దిద్దడానికి కృషిచేసిన వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు తెలిపారు. ఈపండగ మన వెనుకటి సాంప్రదాయం అని, సాంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ పూర్వ వైభవం వస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం అన్నారు. అనంతరం సీసీరోడ్డును మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి బోడ్రాయిని మంచి కేంద్రంగా చేస్తానని, మొండ్రాయికి ఇచినచన హామీలన్నీ నెరవేరాయని, ఒక్క కాలువనీళ్లు వచ్చేది ఉందన్నారు. అనంతరం గ్రామంలో దుర్గామాత గుడి శంకుస్థాపనలో పాల్గొని పూజలు చేశారు. దుర్గామాత గుడి కట్టించడానికి అయ్యేఖర్చును భరిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గుడికట్టించేందుకు గ్రామపెద్దలు ఎవరో ఒకరు ముందుండి పనులు చేయాలని తెలిపారు. గుడికట్టిన తరువాత ప్రారంభోత్సవానికి వస్తానని తెలిపారు. అదేవిధంగా మంత్రి అంబేద్కర్ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ ధరావత్ జ్యోతి, మార్కెట్ చైర్మన్ పేరం రాము, మండల పార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ, మండల రైతుబంధు అధ్యక్షులు దీకొండ వెంకటేశ్వరరావు, ఈజీఎస్ కౌన్సిల్ సభ్యులు అందెయాకయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, స్థానికప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తీగల శుభకు వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

**పోచమ్మ మైదాన్, డిసెంబరు 11 ప్రభాతవార్త :**

స్వామి వివేకానంద ఐకాన్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఎన్‌జీవో తీగల శుభ అన్నారు. ఈసందర్భంగా తీగల శుభ మాట్లాడుతూ వరంగల్ నుంచి స్వయంకృషి మహిళా సొసైటీలో వారు చేస్తున్న సేవలకు గాను బికె టాలెంట్ ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ కెఎఫ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యుఎస్ఏ వారు ఢిల్లీలో స్వామి వివేకానంద ఐకాన్ అవార్డును హర్యాన ఎమ్మెల్యే ఓం పాల్ కశ్యప్, సుప్రీమ్‌కోర్టు జడ్జి కాళీరమన్ ఎన్‌జీవో తీగల శుభ తోపాటు స్వయంకృషి మహిళా సొసైటి సభ్యులకు ఈ అవార్డును అందచేసి ప్రశంసాపత్రంను అందించినట్లు తెలిపారు. వరంగల్‌లోని స్వయంకృషి మహిళా సొసైటీ వారు వయోవృద్ధుల సహాయార్థం చేస్తున్న సహాయ సహకారాలకు గాను కెఎఫ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు స్వామివివేకానంద ఐకాన్ అవార్డును అందించడం చాలా సంతోషదాయకమని, వరల్డ్‌బుక్ ఆప్ రికార్డ్స్‌లో తనకు, సొసైటీకి స్థానం లభించడం ఆనందంగా ఉందన్నారు.




# మూలమలుపులతో ప్రమాధాలు...



### ఆందోళనలో ప్రయాణికులు

**దుగ్గొండి, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

దుగ్గొండి మండలంలోని పలు ప్రాంతాలలో మూల మలుపులు ఉండి నిత్యం ప్రమాదాలు జరుగుతుండటంతో పలువురు ప్రయాణికులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. ప్రధానంగా గిర్నిబావి సెంటర్ నర్సంపేట, వరంగల్, పట్టణాల ప్రధాన రహదారి ఉండటంతో ఈ రహదారి గుండా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు నడుస్తుంటాయి. గిర్నిబావి నుంచి నర్సంపేటకు వచ్చే ప్రధాన రహదారి గ్రామ సమీపంలో మూల మలుపు ఉండటం వల్ల యేడాదిలో పదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ఈ మూల మలుపులలో లారీ డీకొని ఒక వ్యక్తి మృతిచెందారు. నాలుగు సంవత్సరాల క్రితం మందపల్లి గ్రామానికి చెందిన కోల సురేష్ ఎడ్లబండిపై వస్తుండగా వెనుక వైపు నుంచి ఆర్టీసి బస్సు డీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఇటీవల ఓ వ్యక్తి అక్కడే ఉన్న కల్వార్టుకు డీకొని మృతిచెందారు. రెండు రోజుల క్రితం ఓ టూవిలర్‌పై వెళుతూ అదుపు తప్పి పడటంతో కాలు విరిగింది. ఇదే ప్రాంతంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అదుపు తప్పి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. నర్సంపేట మండలం కమ్మలపల్లి గ్రామానికి చెందిన పొదుపు సంఘం గణకుడు ఇదే ప్రాంతంలో అదుపు తప్పి పడి ప్రాణాలు కోల్పోయాడు. గిర్నిబావి నుంచి దుగ్గొండి వరకు ఆరు చోట్ల మూలమలుపులు ఉండటంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. గిర్నిబావి నుంచి దుగ్గొండికి పోవుచుండగా తొగర్రాయి క్రాస్ రోడ్డు వద్ద అనేక ప్రమాదాలు సంబవించాయి. ఇటీవల కాలంలో ఇద్దరు వ్యక్తులు టూవిలర్‌పై నాచినపల్లి పోయి వస్తుండగా మొరం కుప్పడు డీకొని పడటంతో ఓ వ్యక్తి మృతిచెందగా మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఇదే చోట మరెంతో మంది ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. అదేవిధంగా వెంకటాపురం నుంచి దుగ్గొండికి పోతుండగా గ్రామం మధ్యలో ఉన్న మూల మలుపులు అతి ప్రమాదకరంగా ఉండటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. దుగ్గొండి నుంచి లక్ష్మీపురం వరకు గల రహదారిపై మూడు చోట్ల మూల మలుపులు ఉన్నాయి. దుగ్గొండి నుంచి నల్లబెల్లి ప్రధాన రహదారికి పొడవునా మూడు చోట్ల మూల మలుపులు ఉండటంతో ఈ రూట్లో సైతం ప్రమాదాలు సంబవించాయి. మూలమలుపుల వద్ద ఆర్‌అండ్‌బి అధికారులు కానీ, ఆర్టీసి అధికారులు కానీ ఎలాంటి సూచిక బోర్డులు పెట్టకపోవడంతో ప్రమాదాలు సంబవిస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి మూల మలుపుల వద్ద ప్రమాదాల సూచికలతో ఏర్పాటు చేసి బోర్డులు పెట్టి ప్రమాదాలు నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ముక్కోటి వేడుకలకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ని హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయం వద్ద ఆలయ అధికారులు, వేద పండితులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అనంతరం వేడుకల కర పత్రాలను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.శివాజీనాయక్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఎంసెట్ శిక్షణ

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహణకు అంతరాయం లేకుండా లీజర్ పీరియడ్‌లలో విద్యార్థులకు ఎంసెట్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. వచ్చే ఫిబ్రవరిలో ప్రాక్టికల్ పరీక్షలు, మార్చిలో థియరీ పరీక్షలు జరగనున్నాయి. ఆ తరువాత రెండు, మూడు నెలల పాటు ఉచితంగా ఎంసెట్ శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వార్షిక పరీక్షలు పూర్తి అయిన తరువాత విద్యార్థులకు ఉచిత వసతి సౌకర్యంతో పాటు భోజన సదుపాయాలను కూడా కల్పించి శిక్షణ ఇవ్వనున్నారు. ఎంసెట్ శిక్షణకు ముందు చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులను గుర్తిస్తారు. సైన్స్ అధ్యాపకులు ఎంసెట్‌పై సదరు విద్యార్థులకు వివరిస్తారు. ముందుగానే ఎంసెట్ శిక్షణకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేస్తారు. ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కళాశాలల్లో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి అందుకు అనుగుణంగా బాలురు, బాలికలను ఎంపిక చేసి ఎంసెట్ శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెగ్యులర్ తరగతులను నిర్వహిస్తూనే మరో వైపు ఖాళీ సమయంలో ఎంసెట్ శిక్షణ ఇచ్చే విధంగా సైన్స్ అధ్యాపకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విద్యార్థులకు ఇదొక మంచి అవకాశం కావడంతో హర్షాన్ని వ్యక్తం చేసు_్తన్నారు. ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించిన మంచి భవిష్యత్‌కు బాటలు వేసుకునే అవకాశం కలుగుతుంది.

# ఈనెల 13,14న జాతీయ సదస్సు

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**

విశ్వవిద్యాలయ ఎస్సీ/ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ సదస్సు దళిత గిరిజన సాహిత్యం-సామాజిక, సాంస్కృతిక అధ్యయనం, అనే అంశంపై డిసెంబరు 13,14 తేదీల్లో విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు సంచాలకులు డాక్టర్ ఎ.జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. 13వ తేదీ ఉదయం జరుగు ప్రారంభ సమావేశం వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథిగా సుప్రసిద్ధ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత, తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు గోరంటి వెంకన్న విశిష్ట అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి విచ్చేస్తారని, సదస్సులో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య కీలక ఉపన్యాసం చేస్తారని, గౌరవ అతిథులుగా హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ ఆచార్య పిల్లల మర్రి రాములు, ఆర్ట్స్ విభాగాల డీన్ ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు, ఆత్మీయ అతిథులుగా మహిళ అధ్యయన కేంద్ర సంచాలకులు డాక్టర్ బి. దీపాజ్యోతి, మైనార్టీసెల్ సంచాలకులు డాక్టర్ కనీజ్ ఫాతిమా, అంబేద్కర్ అధ్యయన కేంద్ర సంచాలకులు డాక్టర్ ఎల్‌పీ రాజ్‌కుమార్, బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ బి.నాగరాజు విచ్చేస్తారని ఆమె తెలిపారు. అదే విధంగా 14వ తేదీ సాయంత్రం జరుగు ముగింపు సమా వేశంలో సభాధ్యక్షులు ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివా సరావు వ్యవహరిస్తారని, విశిష్ట అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యా లయ ఆచార్యులు ఆచార్య గోనానాయక్, ఆత్మీయ అతిథులుగా క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, విశ్వవిద్యాలయ యుజీసీ సమన్వయ అధికారి ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిదా ్యలయ తెలుగు విభాగ అధిపతి ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ విచ్చేస్తారని తెలిపారు.

## కాల్వను తవ్వారు... పనులు ఆపారు..!

**ప్రభాతవార్త- చెన్నారావుపేట:**

రహదారి చెంతనే తీసిన కాల్వ అసంపూర్తిగా ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో నెలకొంది. గ్రామ చెంతనే గత నెల రోజుల క్రితం యంత్రాల సహాయంతో కాల్వ తవ్వారంటున్నారు. గ్రామంలోకి కేబుల్ వైర్లు కాని, ఇతర పైప్‌లైన్ల కోసం తీసిన కాల్వ అలానే ఉండిపోయిందంటున్నారు. కాల్వలను తీయగానే పనులు పూర్తి చేసి పూడ్చాల్సి ఉండగా నిర్వాహకులు వదిలేసి కనిపించకుండా పోయారంటున్నారు. దీంతో ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీప గిరిజన తండాలతో పాటు గ్రామస్తులు, నిత్యం ఈ దారి గుండానే మండల కేంద్రానికి వచ్చి వెళుతుంటారు. అసలే ఇరుకు రహదారి ఆపై తీసిన కాల్వ మట్టంతా రోడ్డుపైనే పోశారంటున్నారు. దీంతో మూల మలుపు వద్ద మట్టి ప్రమాదకరంగా మారిందంటున్నారు. అత్యవసర సమయాల్లో వెళ్లాలంటే ఈ మట్టితో ప్రమాదం జరిగే పరిస్థితి ఉందంటున్నారు. కాల్వను తీసిన నిర్వాహకులు ఇలానే వదిలేస్తారా అంటూ పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# భాజాపా టేకులపల్లి మండల అధ్యక్షుని కుమారుని ధారుణ హత్య

**- ఆర్థిక లావాదేవాదేవీలే కారణమని సమాచారం**

**- గొంతుక, చేతులు, కాళ్లను కోసి హత్య**

**- పంచాయతీ కార్యాలయం ఆవరణలో మృతదేహం**

ఇల్లెందు/టేకులపల్లి, ప్రభాతవార్త :







ఇల్లెందు నియోజకవర్గం టేకులపల్లి మండలంలో ఆదివారం యువకుని దారుణ హత్య సంఘటన సంచలనమైంది. వివరాల్లోకి వెళితే.. భారతీయ జనతా పార్టీ టేకులపల్లి మండల అధ్యక్షుడు ధారావత్ బాలాజి కుమారుడు అశోక్ (27)ని అతి కిరాతకంగా హత్య చేశారు. ఆర్థిక లావాదేవీల వివాదాల నేపథ్యంలోనే యువకుడ్ని దారుణంగా హత్య జరిగినట్లు తెలుస్తుంది. ధారావత్ అశోక్ ఖమ్మంలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో ఫోన్ కాల్ రావడంతో ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు అంటున్నారు. ఆదివారం ఉదయం వరకు ఇంటికి రాకపోవడంతో తండ్రి ఆరా తీయడం మొదలు పెట్టి పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు వెళ్లారని తెలిసింది. ఆ సమయంలోనే ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మృతదేహం కనిపించినట్లు సమాచారం రావడంతో పోలీసులతో వెళ్ళి పరిశీలించారు. అశోక్ ఫోన్‌కు వచ్చిన చివరి కాల్ ఆధారంగా ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు గ్రామానికి చెందిన గుగులోత్ గోవింద్ కుమారుడు ప్రేమ్‌కుమార్ (కిట్టు)గా గుర్తించి ఆ యువకున్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అశోక్ గొంతు, రెండు చేతులు మణికట్టు వద్ద, రెండు కాళ్లు కోసిన ఆనవాళ్లు ఉన్నాయి. ముఖంపై బండరాళ్లు మోది హత్య చేసినట్లు కనిపిస్తుంది. ముఖ్యంగా ఆర్థిక లావాదేవీల నేపథ్యంలోనే హత్య జరిగిందా, ఇంకా ఏమైన కారణాలు ఉన్నాయా అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. దారుణ సంఘటనతో ముత్యాలంపాడు స్టేజీ ప్రాంతం ఒక్క సారి ఉలిక్కిపడింది. పోలీసులు పోలీసుల జాగిలాన్ని తీసుకొచ్చి ఆనవాళ్ల సేకరించారు. హత్య చేసేందుకు పాల్పడినట్లుగా భావిస్తున్న యువకుడు అయ్యప్ప మాలధారణ చేసి ఉండటం విశేషం. హతమార్చిన తర్వాతం మాలధారణలో కాలికి గాయం కావడంతో స్థానిక ఆర్ఎంపీ వైద్యునివద్ద పరీక్షించుకునే సమయంలో తడబడటం కనిపించినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి గత ఏడాది వివాహం జరిగింది. భార్య, మూడు నెలల పాప ఉంది. పోలీసుల విచారణ అనంతరం మృతదేహాన్ని శవపరీక్షకు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చే సమయంలో కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహానికి గురై గుగులోత్ గోవింద్ ఇంటిపై దాడి చేసి స్వల్ప నష్టం కలిగించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి నిందితుల్ని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి, ఇల్లెందు సీఐ బానోత్ రాజు, టేకులపల్లి, బోడు ఎస్ఐలు భూక్య శ్రీనివాస్, రంజిత్‌లు సంఘటనా ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందితో ముందస్తు చర్యలు చేపట్టారు. బీజేపీ మండల అధ్యక్షుడు ధారావత్ బాలాజిని పలు పార్టీల నాయకులు వచ్చి పరామర్శించారు.

## వెంచర్లకు రాజకీయ రంగులు

**- అనుమతులు లేకుంటే ముడుపులు ఇస్తే చాలు**

**- రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు రాజకీయ నేతల ఒత్తిళ్లు**

**- అధికారుల నిర్లక్ష్యానికి కారణమేమిటో?**

కురవి, డిసెంబర్ 11, ప్రభాతవార్త:

కొంతమంది మండల కేంద్రంతో పాటు గ్రామాలలో రైతుల నుండి వ్యవసాయ భూములను కొనుగోలు చేసి వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలతో ప్రభుత్వానికి రుసుములు చెల్లించి భూములను రియల్ ఎస్టేట్ పేరుతో ప్లాట్లుగా చేసి విక్రయాలు జరుపుతున్నారు. అయితే గత కొంతకాలం క్రితం ఓ పార్టీకి చెందిన వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారులను వివిధ కారణాల పేర్లు చెప్పి అధిక మొత్తంలో వారి నుండి డబ్బులు వసూలు చేసినట్లు ఇప్పటికే మండలంలో చర్చించుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన మరో ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యులతో కలిసి మళ్లీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వ్యక్తుల నుండి గత కొన్ని రోజుల క్రితం కొంత నగదు ఇవ్వాలని కోరగా అందుకు నిరాకరించడంతో పంట భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా మండలంలోని కురవి, కందికొండ, చింతపల్లి, బలపాలతో పాటు మిగతా గ్రామాలలో ఇతర ప్రాంతాల నుండి వచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల దగ్గర నుండి ఎకరాల కొద్దీ భూములు కొనుగోలు చేసుకొని ఆ భూములలో ప్లాట్లు చేశారు. దీంతో ఆ వ్యాపారస్తులకు కూడా ఆ భూములతో మూడు పువ్వులు ఆరు కాయలులాగా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజుల నుండి ఇంత జరుగుతున్నప్పటికి మొదట్లోనే ఇలాంటి వెంచర్లపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదనే దానిపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడెందుకు వేసిన వెంచర్లకు అనుమతులు లేవని కొందరు ఫిర్యాదులు ఎందుకు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది వ్యక్తులకు నగదు రూపంలో ఇచ్చిన ముడుపులు ఇప్పుడు మాకు కూడా ఇవ్వాలని డిమాండు పెరుగుతుండడంతో ఆ పార్టీలో ఉన్న నాయకుల మధ్య ఉన్న బేధాబిప్రాయాలే ఇందుకు కారణమా? లేక మరేదైనా కారణం ఉందా? అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంత జరుగుతున్నప్పటికి అరికట్టాల్సిన అధికారులే చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకాడుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



## పేరుకే మినరల్ అంతా కలుషితమే

**- అనుమతి లేకుండా నడుపుతున్న వాటర్ ప్లాంట్లు**

**- ప్రజల జీవితాలతో చెలగాటం**

**- ధనార్జనయే ధ్యేయంగా వాటర్ ప్లాంట్ల యజమానులు**

**- చోద్యం చూస్తున్న అధికారులు**

మరిపెడ, డిసెంబర్ 11, ప్రభాతవార్త:

ఎవ్వరికేమైనా గాని మనం బాగుంటే చాలు. వ్యాపారం బాగా రాణిస్తే చాలనే ధోరణితో వాటర్ ఫ్లాంట్ల వ్యాపారులు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నారు. ప్రజారోగ్యంపై పట్టింపే లేదు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ధనార్జనయే ధ్యేయంగా చేసుకొని ప్రజల ఆరోగ్యంతోనే వాటర్ ఫ్లాంట్ల నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారు. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైనా మినరల్ వాటర్ ఇప్పుడు పల్లెలతో పాటు గ్రామీణ తండాలను సైతం పాకింది. వాటర్ ఫ్లాంటు యజమానులకు అధికారుల అండ ఉండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా చెలామణి అవుతున్నారు. వారి వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా మారిందనడంలో సందేహం లేదు. అధికారులు కాసులకు అలవాటు పడి వాటర్ ఫ్లాంట్ల వైపు కన్నెత్తి చూడడం లేదు. అదే అదునుగా భావించిన ఫ్లాంటు నిర్వాహకులు నిబంధనలు గాలికి వదిలేసి నీటిని శుభ్రపరచడం వడపోతలతో సాంకేతికతలకు తిలోదకాలు ఇస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. డబ్బుకే దాసోహం అవుతున్న ఈ రోజుల్లో పెట్టుబడికి 20 రెట్లు రెట్టింపు వచ్చే వ్యాపారాలకే మొగ్గు చూపుతూ ఎలాంటి అనుమతి లేకుండా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటర్ ఫ్లాంట్లపై పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనలకు అనుగుణంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## పొదెం వీరయ్య నియామం పట్ల హర్షం

పినపాక ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా పొదెం వీరయ్యను నియమించడం పట్ల మండల అధ్యక్షుడు గోడిశాల రామనాధం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారంలో గల ఆ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు రామనాధం ఆధ్వర్యంలో జిల్లా డిసిసి అధ్యక్షుడిగా మరొకసారి భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎవరైతే శక్తి వంచన లేకుండా కృషి చేస్తారో వారిని గుర్తించడమే కాకుండా వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుంది. అనడానికి పొదెం వీరయ్యకు జిల్లా అధ్యక్షుడిగా నియమించడమే ఉదాహరణ అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా మరోసారి పొదెం వీరయ్య నియమించడం పట్ల సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొంబతిని శ్రీను, ఎస్సి సెల్ అధ్యక్షుడు జాడి రాంబాబు, మహిళా అధ్యక్షురాలు పాయం సమ్మక్క, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పొనుగోటి చందర్‌రావు, గట్ల శ్రీనివాసరెడ్డి, చందా వరప్రసాద్, కొమరం రమేష్, గంగిరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టి ఎల్లవేళలా అండగా నిలుస్తుంది

గార్ల, డిసెంబర్11 ప్రభాతవార్త:



ఆర్థికంగా ఆపదలో ఉన్న కాంగ్రేస్‌పార్టి కుటుంబాలకు పార్టి అన్నివిధాల ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, మనో ధైర్యంగా ఉండాలని ఇల్లందు నియోజకవర్గ మహిళానాయకురాలు, సీతంపేట ఎంపిటిసి గుండెబోయిన నాగమణి అన్నారు. మండల పరిధిలోని పుల్లూరు పంచాయితీ సర్వన్ తండా, సీతంపేట గ్రామాలకు చెందిన పార్టి నాయకులు భూక్య వెంకట్రాంనాయక్, ఎర్రనాగుల బాలు ఇటివల అనారోగ్యంతో మృతి చెందగా వారి సొంతనివాసాలలో కుటుంబాలను ఆదివారం పార్టినాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్బంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 50కేజీల బియ్యం, ఆర్థిక సహాయంం అందించి పార్టి అన్ని విధాల కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తు ఆర్థికచేయూత అందిస్తుందని, మనోధైర్యంగా ఉండాలని తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు బాణోత్ వీర్యా, అజ్మీర బాబురావు, భూక్య వీరు, తదితరులున్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

**FOR SALE**

★ **PRIME RESIDENTIAL** Plot in Nizampet for Sale North East corner just meters away from main road and commercial Space. **Contact 8555059150.**

(Ro.No.43807)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## వంశీకృష్ణని పరామర్శించిన ప్రభుత్వ విప్ రేగా

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండి మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు వల్లూరుపల్లి వంశీకృష్ణ తల్లి రజినికుమారి ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంఘటన చోటు చేసుకుంది. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదివారం వంశీకృష్ణ నివాసానికి వెళ్ళి రజిని కుమారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యంతో ఉండాలి అని సూచించారు.

## ప్రతిభకే పట్టం

**-మరోసారి వీరయ్యను వరించిన జిల్లా అధ్యక్ష పదవి**

**-హర్షం వ్యక్తం చేసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గెయ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా భద్రాచలం ఎమ్మెల్యే పొదేం వీరయ్యను రెండవసారి నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సారపాక ప్రధాన కూడలిలో పట్టణ అధ్యక్షులు యల్లంకి రాము ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు హర్షం వ్యకతం చేశారు. బాణా సంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి అదిష్టానం పెద్ద పీట వేస్తాది అని, ప్రజల మనిషి నిత్యం ప్రజలతోనే గడుపుతూ పార్టీ అభివృద్ధికి పాటుపడే పొదేం వీరయ్య ప్రతిభకు దక్కిన పట్టం అని కొనియాడారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ జిల్లా కాంగ్రెస్ పార్టీని బలోపేతంగా తయారు చేస్తున్న పొదెం వీరయ్యను మరొక సారి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం హర్షించదగ్గ విషయమని, ఇది జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు చాలా ఆనందకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పూల పెల్లి సుధాకర్‌రెడ్డి, ఇమ్రాన్, ఈశ్వర్‌రెడ్డి, ధరావత్ రాములు, ప్రవీణ్, నాగరాజు, ఆరిఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ముందు చూపు లేని పైపు లైన్ నిర్మాణాలు

**-ఎల్ఎల్ రోడ్డు విస్తరణ పనులతో నిలిచిపోయిన సాగునీరు**

**-30 గ్రామాలకు నిలిచిన భగీరథ త్రాగునీరు**

**-రోడ్డు విస్తరణతో పైపు లైన్లు మార్చలంటున్న అధికారులు**

**-రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యే దాకా గిరిజన గ్రామాలకు త్రాగునీరు ప్రశ్నార్ధకమే..?**




దుమ్ముగూడెం ప్రభాతవార్త:

మిషన్ భగీరథ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇంటిఇంటికి త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం దుమ్ముగూడెం మండలంలో అనేక గ్రామాలలో అంతంతమాత్రంగానే అమలు అవుతుంది. మండలంలోని మారుమూల గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా మారుమూల గ్రామాలకు త్రాగునీరు సరఫరా సరిగా అందటంలేదని గ్రామప్రజలు విమరిస్తున్నారు. ఇట్టి సమయంలో సంబంధిత అధికారులకు ముందు చూపు లేకపోవడం వలన సుమారు 30 గ్రామాలకు త్రాగునీరు సరఫరా నిలిచిపోయే పరిస్థితిలు ఏర్పాడ్డాయి. ఎన్నో సంవత్సరాలుగా గిరిజన గ్రామాలప్రజలు ఎదురుచూస్తున్న మండలంలో రెండవ ప్రధాన రహదారి అయిన ఎల్ఎల్ రోడ్డు ములకపాడు నుండి చెరుపల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణ పనులను ఆర్అండ్‌బి అధికారులు ఇటీవల చేపట్టారు. గతంలో ఉన్న రహదారి ప్రక్కనే మిషన్ భగీరథ ద్వారా గిరిజన గ్రామాలకు త్రాగునీటి సరఫరా కోసం మంచీనీటి పైపు లైన్ నిర్మాణ

పనులు చేపట్టారు. రోడ్డు విస్తరణలో భాగంగా తూముల నిర్మాణం కోసం పనులు చేస్తున్న సమయంలో రోడ్డు ప్రక్కనే నిర్మించిన పైపు లైన్లకు రంధ్రాలు ఏర్పాడి మంచినీళ్ల లీక్ అవడం వల్ల ఆయా గ్రామాలకు మంచినీటి సరఫరాను నిలుపుదల చేశారు. పాత రోడ్డు ప్రక్కనే పైపు లైన్ల నిర్మాణం ఉండటం వల్ల ఏర్పాడుతున్నాయని ఆ పైపు లైన్లు తోలగించాలని ఆర్అండ్‌బి అధికారులు మిషన్ భగీరథ అధికారులకు తెలిపినట్లు తెలిసింది.

**-30 గ్రామాలకు నిలిచిపోనున్న మంచినీటి సరఫరా**

అధికారుల ముందు చూపు లేకపోవడం వలన ఎల్ఎల్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయ్యే వరకు పలు గిరిజన గ్రామాలకు మంచీనీటి సరఫరా నిలిచిపోనుంది. గతంలో ఉన్న పాత రోడ్డు ప్రక్కనే నిర్మించిన పైపు లైన్లను తొలగించి, రోడ్డు విస్తరణ జరిగిన తర్వాత మరో స్థానంలో కొత్త పైపులైన్ నిర్మాణాలు చేపట్టేవరకు పలు గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోనుంది. ప్రభుత్వ అధికారుల సమన్వయ లోపం వలన అనేక గిరిజన గ్రామలకు మిషన్ భగీరథ ద్వారా మంచీనీటి సరఫరా నిలిచిపోనుంది. రెండు శాఖలకు చెందిన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమైన చేస్తరేమో వేచి చూడాల్సి ఉంది.

# తెలంగాణలో మావోయిస్టు పార్టీది ముగిసిన అధ్యాయం

**-ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్**

చర్ల ప్రభాతవార్త:

నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణలో ప్రజల మద్దతును పూర్తిగా కోల్పోయిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి ఐపిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మావోయిస్టులు ఆదివాసుల అభివృద్ధి నిరోధకులుగా మారి వారి సంఘవిద్రోహ చర్యలను పరిరక్షించుకోవడానికి ఆదివాసులను పావులుగా వాడుకుంటూ ఛత్తీస్‌గఢ్ అడవుల్లో తలదాచుకుంటున్నారని అన్నారు. మావోయిస్టు నాయకులు ఆదివాసీలపై పాల్పడుతున్న దౌర్జన్యాలను గ్రహించిన ప్రజలు మావోయిస్టు పార్టీకి సహకరించడం లేదని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టులు నిర్వహించే మీటింగులకు తెలంగాణ గ్రామాల నుండి ప్రజలు ఎవరూ హాజరుకాకుండా మావోయిస్టులను తిరస్కరించడం జరిగింది. గతవారం మావొయిస్టు పార్టీ పి.ఎల్.జి.ఎ ఆవిర్భావ వారోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని పెద్ద ఎత్తున కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రచారం చేసినా, ఎలాంటి కార్యక్రమాలు చేయలేక ప్రజల సహకారంతో కొల్పోయి భంగపడ్డారు. తెలంగాణ స్టేట్ మావోయిస్టు పార్టీ కమిటీ నాయకులు ఛత్తీస్‌గఢ్‌లోని అడవుల్లో కూర్చొని తమ విలాసవంతమైన జీవితాల కోసం ఆదివాసీ ప్రజల నుండి, కాంట్రాక్టర్ల నుండి, రైతుల వద్ద నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేయడానికి వివిధ రకాల పద్ధతుల ద్వారా ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే మైనర్ బాలబాలికలను మావోయిస్టు పార్టీలోకి బలవంతంగా చేర్చుకోవడానికి గత కొంతకాలంగా వారు చేస్తున్న ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలోని క్రింది స్థాయి క్యాడర్‌పై చూపుతున్న వివక్షతను గ్రహించి ఇప్పటికే చాలా మంది సభ్యులు పోలీసులు ఎదుట లొంగిపోవడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో వారి ఉనికిని చాటుకోవడానికి ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, పశువుల సంచరించే ప్రదేశాలలో బూబీ ట్రాప్స్, ల్యాండ్‌మైన్స్, ప్రెజర్ మైన్స్ లాంటి పేలుడు పదారాధలను అమర్చుతూ ఆదివాసీల ప్రాణాలకు ముప్పువాటిల్లెలా ప్రవర్తస్తున్నారని తెలియజేశారు. మావోయిస్టు పార్టీ నాయకులు పాల్పడే చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టు పార్టీది ముగిసిన ఆధ్యాయం అని వివరించారు.

# మైపా పోరాట స్ఫూర్తితో మాల మహానాడు ముందుకు సాగాలి

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండల మాల మహానాడు మాజీ అధ్యక్షుడు మైపా వెంకటేశ్వరరావు పోరాట స్ఫూర్తితో నేటితరం ముందుకు సాగాలని మాల మహానాడు పెద్దలు తడికల లాలయ్య, ఎడెళ్ళ చంద్రం, కొంగూరు నరసింహారావు, రమణారావు, దొడ్డా ప్రభుదాసు, కోడిరెక్కల వెంకటేశ్వర్లు, మైపా చినవెంకటేశ్వర్లు, కర్రి మల్లూరు, కాకర్ల సుందరం, తోటమల్ల వరప్రసాద్ తదితరులు పిలుపునిచ్చారు. లింగాపురం గ్రామానికి చెందిన మాల మహనాడు సీనియర్ నాయకులు మైపా వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించి, మైపా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రకటన విడుదల చేశారు. మైపా వెంకటేశ్వరరావు ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతుల చేపట్టకముందు చర్ల మండల మాలమహానాడు అధ్యక్షుడిఆ చురుకైన పాత్ర పోషించారని తెలిపారు.



ఆరె మాల కులస్తులు నిజమైన ఎస్‌సిలు కాదని, దళితులకు వారికి ఎలాంటి సంబంధాలు లేవని, స్థానిక ఎస్‌సిలను వారు అంటరానివారిగానే చూస్తారని, మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన ఆరెలు చర్లలో ఒకవైపు ఉన్నత కులస్తులుగా చలామణి అవుతూనే, మరోవైపు టీసీలు, ఇతర సర్టిఫికెట్లు టాంపరింగ్ చేసి దొడ్డిదారిన ఆరె మాలల తీసుకున్న ఎస్‌సి కులధృవీకర పత్రాలు రద్దు చేయాలని, మాల మహానాడు అధ్యక్షుడిగా పోరాటం చేసి ఆ రోజుల్లో ఆరెమాలలకు అధికారులు ఎస్‌సి సర్టిఫికెట్లు ఇవ్వకుండా అడ్డుకొని మాలజాతికి ఎనలేని మేలు చేశారని గుర్తు చశారు. మైపా పోరాట పటిమకు ఇది నిలువెత్తు సాక్ష్యం అన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో నేటితరం మాల మహానాడు నాయకత్వం మాలల ఇబ్బందులు, సమస్యలపై రాజీపడకుండా పోరాడాలని ఆకాక్షించారు. మైపా వెంకటేశ్వరరావు మరణం మాలజాతికి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు.




# ఏఐసీసీకి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు





**బోనకల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త ః** కాంగ్రెస్ అధిష్టానం టీపీసీసీ కమిటీలను ప్రకటించిన విషయం తెలిసిందే. 18మందితో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. టీపీసీసీ కమిటీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 10మంది నేతలకు టీపీసీసీ కమిటీలలో సుముచిత స్థానం కల్పించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, జడ్పీటీసీ మోదుగు సుధీర్‌బబు, వైస్ ఎంపీపీ రమేష్, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దిన్, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉమ్మినేని రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు, కిసాన్ సెల్, ఎస్సీ సెల్స్‌తో పాటు వివిధ సెల్స్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసూత ఏఐసీసీకి కృతజ్ఞతలు తెలిపారు. 2023 లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనుందనీ, ఇప్పటి నుంచే ప్రతీ కార్యకర్త పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాన కాంగ్రెస్‌లో రాజకీయ వ్యవహారాల నూతన కమిటీగా 18మంది నియమి ంచగా ఆ కమిటీలో చైర్మన్‌గా మాణ ిక్యం, ఠాగూర్‌లు సభ్యులుగా రేవంత్‌రెడ్డితో పాటు జిల్లాకు చెందిన సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్ర మార్క, మాజీ మంత్రి రేణ/కాచౌదరి నియమించారు. వీరితో పాటు పలు పదవుల్లో ఉమ్మడి జిల్లా నేతలు మాజీ మంత్రి స్తంబాని చంద్రశేఖర్, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య, పోట్ల నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, మానవతా రాయ్‌నీ వివిధ కమిటీలలో నియమించింది. వీరితో పాటు సామాజిక వర్గాల వారీగా మరికొంత మంది నేతలను కాంగ్రెష్ అధిష్టానం అదికారికంగా నియమించింది.

# కంఠాత్మకూర్ వాగులో మహిళా మృత దేహం లభ్యం



**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలం కంఠాత్మకూర్ శివారు వాగులో గుర్తు తెలియని మహిళా మృత దేహం లభ్యమైంది. విషయం తెలుసుకున్న పరకాల సీఐ కిషన్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ముందు రోజు పరకాలకు చెందిన కందుకూరి రాజు మేనత్త అయిన పావుశెట్టి సమ్మక్క భర్త సమ్మయ్య అనే మహిళా మిస్ అయినట్టు ఎఫ్ఐఆర్ నమోదు కాగా ఆ మృత దేహాన్ని చూసి వారి బందువులకు వెంటనే సమాచారం ఇవ్వగా మహిళా మృతదేహాన్ని గుర్తించినట్లు సీఐ తెలిపారు.

# భూపోరాటాలకు సిపిఐ రాష్ట్ర నాయకులు సంఘీబావం



**భీమదేవర పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 11:** భీమదేవర పల్లిలో చేస్తున్న భూపోరాటాలకు సిపిఐ రాష్ట్ర నాయకులు ఆదివారం సంఘీబావం తెలిపారు. మండల ప్రదాన కార్యదర్శి ఆదరి శ్రీను ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిదిగా పాల్గోని మాట్లాడుతూ ప్రభత్వం పేద ప్రజలకు నివాస స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్స్ ఇవ్వక పోవడం కారనంగానే పేదప్రజల తరుపున ఎర్రజెండా నీడన భూపోరాటాలు చేయాల్సి వస్తుందని అన్నారు. ప్రజల ఓట్లతో అధకారంలోకి వచ్చి పేదప్రలను మరిచి పోయిదని, రాష్ట్ర ప్రభుత్వం జి.వొ 58 అమలు చేయకుండా జాప్యం చేస్తుందని అన్నారు. ఇంటి స్థనం ఉన్న ప్రగి ఒక్కరికీ ఇంటి నిర్మానం కోసం 5లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యరకమంలో కర్రె భిక్షపతి, మహిళా సమాక్య జిల్లా కార్యదర్శి రమ, తిరుపతి, అదరి రమేష్, పిట్టల రమేష్, మధుకర్, మమత, ఐశ్వర్య పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సిపి ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా ఆంధోళన



**నేలకొండపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్తః** శాంతియుతంగా ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన వైఎస్సార్‌టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దీక్షను పోలీసులు భగ ్నం చేయడం అపప్రజామిక చర్య అంటూ వైఎస్సార్‌సిపి నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ఆదివారం నేలకొండపల్లి నందు ధర్నా, రాస్తారోకో ఆంధోళన నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నియంతృత్వ వైఖరిని నిరసిస్తూ వారు నినాధాలు చేస్తూ ఆంధోళన చేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టిపి మండల నాయకులు పసుపులేటి సైదులు, బోయిన ఉపేందర్, సూరేపల్లి శ్రీను, బిందె అగ్నిష్ , ఎస్‌కే. షరీఫ్, కాశీబ్రహ్మం, పరిటాల లక్ష్మణ్, మాతంగి రాజేందర్, నందిగామ ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## రూ.25 వేలు విలువ చేసే మంగళ సూత్రాలు బహుకరణ



**నేలకొండపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్తః** నేలకొండపలి ్ల గ్రామంలోని భక్తరామదాసు ధ్యాన మంది రంలోని శ్రీగోదాదేవి అమ్మ వారికి ఆదివారం కొందరు భక్తులు రూ. 25వేలు విలువ చేసే మంగళ సూత్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్

# పిఆర్‌టియు జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం సింగరేణి కార్మిక భవనంలో పిఆర్ టియు తెలంగాణ సర్వసభ్య సమావేశం జరిగి ంది. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా నూత ూన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర నాయకులు మన్నె చంద్రయ్య, ఎన్నికల అధికారిగా వాంకుడోతు జ్యోతి వ్యవహరించారు. ఈ సమావేశంలో జిల్లా అద్యక్షుడుగా రాచర్ల శ్రీనివాస్, సహ అద్యక్షు లుగా మంద రమేష్, ఉపాద్యక్షులుగా వేల్పుల సాగర్, మంం ూళపల్లి చిరంజీవి, బండారి కుమాం ూస్వామి, జిల్లా మహిళా ఉపాద్యక్షురాలిగా యస్ కరుణశ్రీ, ప్రధాన కార్యదర్శిగా పసుల శంకర్, కార్యదర్శులుగా మేకల సంతోష్, కురుసం అశోక్, గంట రామక్రిష్ణ, బి మంజులలు ఏకగ్రీ వంగా ఎన్నిక ూయినట్లు ఎన్నికల అధికారి ప్రకటి ంచారు. ఈ సమావేశంలో పలు తీర్మా ణాలు చేశారు. సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను తక్షణమే అమలు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రమో షన్‌లతో కూడిన బదిలీలను వెంటనే చేపట్టాలని, 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాద్యా యులకు న్యాయం చేయాలని కోరారు. నిలిచిపోయిన స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న సప్లిమెంటరీ బిల్లులను మంజూరు చేయా లని, స్కావెంజర్లను నియమిం చాలని, ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం గురించి ఉపాద్యా యులపై ఉన్న ఒత్తిడిన తగ్గించాలని, ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాద్యాయుడు ఉండే విధంగా చర యలు తీసుకో వాలని తీర్మానం చేశారు. నాయకులు దావు రమేష్, రావులకార్ వెంకటేష్, రవి, మంద రమేష్, శంకర్, రఘునందన్, శ్రీపాల్, రాపర్తి రాంబాబు, శ్యాం పాల్గోన్నారు.

# సీఐటియు నూతన కమిటీ ఎన్నిక





**భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీఐటియు నూతన కమిటీని జిల్లా మహాసభల్లో ఎన్నుకున్నారు. పట్టణంలో జరిగిన మహాసభల సందర్భంగా సీఐటియు జండాను కంపేటి రాజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్య అతిధిగా హాజరు కాగా కమీటీ ఎన్నిక జరిగింది. జిల్లా అద్యక్షుడుగా కంపేటి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా చెన్నూరి రమేష్ ఎన్నికయ్యారు.

## నేడు మండలపరిషత్ సమావేశం

**భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త** భూపాలపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వ హించటం జరుగుతుందని ఎంపిడివో అనిల్‌కుమార్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## పసిపాప విక్రయంపై ప్రచారం..!

**నెక్కొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త** మండలంలోని గిరిజనతండాకు చెందిన ఓ గిరిజన దంపతులకు ఇటీవల కాలంలో మహబూబాబాద్ జిల్లాలోని ఓ ఆసుపత్రిలో అమ్మాయి జన్మించడం జరిగింది. ఓ వ్యక్తికి విక్రయించినట్లు కూడా మండలంలో ప్రచారం జరుగుతుంది. నెల రోజుల క్రితం ఆ పసిపాపను అమ్మినట్లు మండలంలో సోషల్ మీడియాలలో చెక్కర్లు కొడుతోంది.




# ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

## - ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*

రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని రేగళ్ల పెద్దతండా పంచాయతీలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు అధైర్యపడొద్దని, దళారులను నమ్మి మోసపోవద్దని, సొసైటీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయాలు చేయాలని కోరారు., ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వజ్జా రాజు, సర్పంచ్ బద్రి, బాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

*సుజాతనగర్, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*



అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని సర్వారం పంచాయతీ ఒడ్డుగూడెం తండాలో అభయాంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి దీక్షాపరుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 41 రోజులు నియమ నిస్టములతో భక్తి శ్రద్దలతో దీక్షను పురస్కరించుకొని ఆదివారం గురుస్వాములు రాంబాబు, మిట్టు స్వామి చేతుల మీదుగా ఇరుముడులను ధరించి శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మణిమాల భక్తబృందం గురు స్వాములు, రాజేష్, వినోద్, మోతిలాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమగ్ర సంక్షేమ చట్టం, మూడు ఎకరాల భూమి హామీ అమలు కోసం ఉద్యమిద్దాం

*కొత్తగూడెం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*




వ్యవసాయ కార్మికుల సమగ్ర సంక్షేమ చట్టం అమలు కోసం సీఎం కేసీఆర్ ఇచ్చిన మూడు ఎకరాల భూ పంపిణీ కోసం వ్యవసాయ రంగ కార్మికులు ఉద్యమబాట పట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య పిలుపునిచ్చారు. కొత్తగూడెం శేషగిరిభవన్‌లో ఆదివారం జరిగిన సంఘం జిల్లా కౌనర్సిల్, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు సమావేశానికి ఆయన పాల్గొని మాటాల్డఆరు. వ్యవసాయ కార్మికులకు, పేఉదలకు ఇచ్చిన హామీలు ఏండ్లు గడుస్తున్నాఅమలుకు నోచుకోవడం లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడంలో కేసీఆర్ దిట్ట అని విమర్శించారు. బీకేఎంయూ దేశవ్యాప్తంగా చేసిన పోరాటాల ఫలితంగానే గ్రామీణ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం సాధించుకున్నామని అన్నారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఈ చట్టాల అమలులో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ పేదలు అన్యాయానికి గురవుతున్నారన్నారు. రేసు ఎల్లయ్య, గుత్తుల సత్యనారాయణ, తమ్మళ్ల వెంకటేశ్వరరావు, వై. భాస్కర్‌రావు, పూర్ణచంద్రరావు, గార్లపాటి రామనాథం, పేరాల శ్రీనివాస్, దారా శ్రీనివాస్, బండి రమేష్, కొంగూరి రాము పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*సుజాతనగర్, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*



రైతు దేశానికి రాజు అని, రైతు బాగుంటే దేశం బాగుంటుందని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఎంపీటీసీలు బత్తుల మానస, పెద్దమళ్ల శోభారాణి, సర్పంచ్ సీకా కృష్ణవేణి, గరిక సాంబయ్య, రాందాస్, రైతు సేమన్వయ కమిటీ సభ్యులు భాగం మోహన్‌రావు, లింగం పిచ్చిరెడ్డి, డైరెక్టర్లు బోడా హరి, అమృత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీల్లో పతకాలు సాధించాలి

*కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*

జిల్లా క్రీడాకారులు జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. ఆదివారం స్థానిక రుద్రంపూర్‌లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో జూనియర్ అథ్లెటిక్స్ పోటీలను ఆమె ప్రారంభించారు., జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అథ్లెట్లను అభినందించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌ను నిర్మించడానికి కృషి చేస్తానని, దీనిద్వారా అన్ని క్రీడలు ఒక్కచోట నిర్వహించవచ్చని అన్నారు. ప్రతిభ కనపర్చిన వారు 13 మంది అథ్లెట్లను జనవరి 12 నుంచి బీహార్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ అంతర జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు పంపుతామని అన్నారు. జిల్లా సెక్రటరీ మహిదర్, రాజేంద్రప్రసాద్, వీవీజీ కృష్ణ, రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, నాగేందర్, గిరి ప్రసాద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎడవల్లి కృష్ణకు సన్మానం

*పాల్వంచ, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*



ఇటీవల కాంగ్రెస్ పార్టీ నూతన నియామకాల్లో భాగంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీగా ఎడవల్లి కృష్ణను నియమించారు. ఈ సందర్భంగా పాల్వంచలోని తన నివాసంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యా పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చారి, నూకల రంగారావు, బద్ది కిషోర్, రాము నాయక్, నాగభూషనం తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు చీరలు పంపిణీ

*ములకలపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :*

ములకలపల్లిలోని సియోను ప్రార్ధనా మందిరంలో క్రిస్మస్‌ను పురస్కరించుకుని క్రైస్తవులకు సంగీత రత్న, సంగీత దర్శకుడు గంటా రమేష్ ఆదివారం 10 మంది వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. సంగీత రత్న అవార్డు రావడం పట్ల ఆనందంగా ఉందని, క్రిస్మస్ వేడుకలను నిరుపేదలు ఘనంగా జరుపుకోవాలని తనవంతుగా ఈ సాయం అందించినట్లు తెలిపారు. అనంతరం ఆయన్ను ఫాస్టర్ గోలి ప్రేమ్‌కుమార్, గోలి రమణ, బర్ల సునీత, కృష్ణవేణి, శ్రావణ్, తేజారాణిలు కలిసి శాలువాతో సత్కరించారు.



## దళిత ఉద్యమకారులకు దళితబందు ఇవ్వాలి

*పాల్వంచ, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*

దళిత ఉద్యమకారులకు దళితబందు ఇవ్వాలని నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం పాత పాల్వంచలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును కలిసి వినతి పత్రాన్ని అందించారు. దళిత ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ రషీద్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉబ్బన రవి, బోగిని సందీప్, పెద్దిబాబు, మంగళగిరి పూర్ణ, నివాస్‌లు పాల్గొన్నారు.



## జీవన్‌జ్యోతి పాఠశాలలో సెమీక్రిస్మస్ వేడుకలు

*ములకలపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన ములకలపల్లి జీవనజ్యోతి స్కూల్‌లో క్రిస్మస్‌ను పురస్కరించుకుని ఆదివారం సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడులకు ములకలపల్లి మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి హాజరై క్రైస్తవులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం హైదరాబాద్‌లో సంగీతరత్న అవార్డు గ్రహీత గంటా రమేష్‌ను అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు శెనగపాటి రవి, వింజరపు ఉమేష్, సునీల్‌సాయి, ఫాస్టర్లు, ములకలపల్లి వాసులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీల సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావిస్తా

**- ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు**



*చంద్రుగొండ, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:* అటవీ ప్రాంతంలోని పోడు వ్యవసాయం చేసుకునే హక్కు ఆదివాసీలకు ఉందని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు అన్నారు. ఆదివారం చంద్రుగొండ మండలం బెండాలపాడు సమీపంలోని ఎర్రబోడు గూడేన్ని ఆయన సందర్శించారు. ఆర్టికల్ 342 ప్రకారం 5వ షెడ్యూల్ ప్రకారం వలస ఆదివాసులు భారతదేశంలోని ఎక్కడైనా నివసించవచ్చని అన్నారు. వలస ఆదివాసులు గ్రామ బహిష్కరణ చేయడం సరికాదని చెప్పారు. అటవీ శాఖాధికారులు వలస ఆదివాసులను ఇబ్బంది పెట్టడంతో వారు ఎదురుదాడికి దిగారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో నిర్లక్ష్యం వల్ల ఆదివాసులకు ఇబ్బంది పెడుతున్నారని ఆయన అన్నారు. వలస ఆదివాసులకు ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు, తాగునీటి వసతి, రహదారులు లాంటి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వలస ఆదివాసులకు కనీసం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడంతో వారు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వలస ఆదివాసీల సమస్యలను కేంద్రం గిరిజన శాఖ కమిషనర్ నందకుమార్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఆయన ఇంటింటికి తిరిగి వలస ఆదివాసుల స్థితిగతులను తెలుసుకున్నారు. ఎఫ్ఆర్‌వోను హత్య చేసిన రెండు కుటుంబాలకు రూ.6 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. మిగిలిన ఆదివాసీ కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఆయనతో పాటు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా గోర్‌మాటి ఆత్మీయ సమ్మేళనం

**- బంజారా పాటలకు స్టెప్పులేసిన చిన్నారులు**



*పాల్వంచ, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:* పాల్వంచ పట్టణంలోని ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో గోర్‌మాటి బంజారా ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎవరెస్టు శిఖర అధిరోహికురాలు మాలావత్ పూర్ణ, యాదాద్రి ఆలయ లక్ష్మీనరసింహ ఆలయ స్తపతి మోతిలాల్



జటావత్‌లు పాల్గొన్నారని రమేష్ రాథోడ్, చందానాయక్‌లు పేర్కొన్నారు. సభాధ్యక్షుడిగా గనియా నాయక్ వ్యవహరించారు. పాల్వంచ పట్టణ పరిధిలో తీజ్ వేషధారణలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూగర్భశాఖ అధికారి బాలు, స్పోర్ట్స్ అధికారి వీరు నాయక్, హీరాని గాంధీలను, ప్రముఖ వైద్యులు బీఎస్‌రావు, బిందు పల్లవి, రాంచందర్, శంకర్‌నాయక్‌లను ఆహ్వాన కమిటీ ఈశ్వర్, దుర్గాప్రసాద్, మోహన్ కుమార్, మోహన్‌సింగ్, జగన్‌బాదావత్, వెంకట్‌లను సన్మానించారు. సేవాలాల్ సేన ఆంగోత్ రాంబాబు, భిక్కులాల్, సపావత్ బాలకృష్ణ, ఈశ్వర్ నాయక్, దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు, జగన్ బాదావత్, వెంకట్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. బంజారా విలేఖరులను సన్మానించారు.



# ఉమ్మడి జిల్లా జర్నలిస్టుల మహాసభలను జయప్రదం చేయండి

**- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్**



*కొత్తగూడెం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:* ఈ నెల 18వ తేదీన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే, టీజేఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని, ఈ సభలకు జర్నలిస్టులు భారీగా తరలి రావాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టులు ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో 18వ తేదీన జరిగే మహాసభలకు తరలి రావాలని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సారథ్యంలో ఏర్పాటైన జర్నలిస్టుల యూనియన్ అనేక సంక్షేమ పథకాలను వెలుగులోకి తీసుకొచ్చి ప్రభుత్వ సహకారంతో వారికి అండగా నిలుస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమాభివద్ధి కోసం యూనియన్ నిరంతరం పాటుపడుతుందని అన్నారు. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్‌తో పాటు సంఘం రాష్ట్ర నాయకులు, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, నగర మేయర్ పూనుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టెంజు అధ్యక్షుడు వట్టికొండ రవి, ఉపాధ్యక్షుడు అప్పాల లక్ష్మణ్, సీహెచ్‌వీ నరసింహారావు, తలారి రవి, అచ్చి పభ్రాకర్‌రెడ్డి, షఫీ, చిన్న పత్రికల కార్యదర్శి అఫ్జల్, కృష్ణంరాజు, కందుకూరి ఈశ్వర్, బండ్ల నరేష్‌లు పాల్గొన్నారు.




# ఆసరా పింఛన్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం

**- సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు**

*జూలూరుపాడు, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిఛన్ల చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తుందని, సమయానికి అందక ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు విమర్శించారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసి వారికి కార్డులు జారీ చేసి దాదాపు మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ వారి ఖాతాలో డబ్బులు పడలేదని అధికారులు చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని, మండలంలో అర్హత ఉన్న పింఛన్లు ధరఖాస్తులు చేసుకొని రాని వారు ఎక్కువగా ఉన్నారని, వారందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపురపు వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా, గడాల అఖిల్, పవన్, కోటే నరేష్, గంజి మధు తదితరులు పాల్గొన్నారు.

# క్వార్టర్లకు డబుల్‌బెడ్‌రూం క్వార్టర్ల నిర్మాణానికి బోర్డు ఆమోదం పట్ల హర్షం



*కొత్తగూడెం, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:* కొత్తగూడెం ఏరియాలో డబుల్‌బెడ్‌రూం క్వార్టర్ల నిర్మాణానికి బోర్డు ఆమోదం తెలిపిందని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ 2018 ఫిబ్రవరి 27న శ్రీరాంపూర్‌లో జరిగిన సింగరేణి ఆత్మీయ సమ్మేళనందో ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు కాలం చెల్లిన క్వార్టర్ల స్థానంలో ఆధునిక విశాలమైన డబుల్‌బెడ్‌రూం క్వార్టర్ల నిర్మాణంలో భాగంగా రెండో దశలో 643 కొత్త క్వార్టర్ల నిర్మించడానికి ఆమోదం పొందిందని అన్నారు. ఇందులో భాగంగా రుద్రంపూర్‌లో 353, సత్తుపల్లిలో 81 క్వార్టర్లను నిర్మిస్తున్నట్లు సీఎండీ చెప్పారని అన్నారు. ఇందుకు సహకరించిన డైరెక్టర్లు, టీబీజీకేఎస్ అధినాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఘంటసాల జయంతి

*పాల్వంచ, డిసెంబర్ 11 - ప్రభాతవార్త:* గానగాంధర్వ పద్మశ్రీ డాక్టర్ ఘంటసాల వెంకటేశ్వర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఘంటసాల అభ్యుదయ కళాసేవా సమితి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. పాల్వంచ పోస్టాఫీస్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక కళాకారులచే ప్రతీ నోటా ఘంటసాల పాట అనే సంగీత విభావరిని నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు మంతపురి రాజుగౌడ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిక్షందాస్, పాకాలపాటి రోషయ్య చౌదరి, నామా బుచ్చయ్య, బాషా తదితరులు పాల్గొన్నారు.



# ఆక్రమణలను తొలగిస్తే ఆనవాళ్ళేవి ?

- పనులు చేయకుండానే నిధుల ఖర్చు చూపారన్న చెన్నూరి
- కలెక్టర్‌కి ఫిర్యాదు చేసేందుకు సమాయత్తం
- తనకింకా బిల్లులు చెల్లించాలంటూ ఎర్త్‌మూవర్ ఆందోళన
- అశ్వారావుపేట పంచాయతీని చుట్టుముడుతున్న వివాదాలు



అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీని వివాదాలు కమ్మేస్తున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా అప్రదిష్టపాలైపోతున్నది. వ్యవస్థాగత లోపాలో..,సర్దుబాట్లో..,ప్రతీ వ్యవస్థలో సవాలక్ష ఉంటాయి. కానీ రెండోకంటికి తెలియకుండా పనికానిచేస్తుంటారు. ఇప్పుడిక్కడ అలా కాదు. ఓ రూ.10 లక్షల పనులు చేశారో లేదో..,వందకోట్ల ఖర్చుపెట్టినప్పుడు కూడా రాని సంక్షోభం వచ్చిపడింది. అందుకు కారణం ఈ డబ్బుని క్రమపద్ధతిలో వాడకపోవడమే అనే విషయాన్ని ప్రభాతవార్త ఇప్పటికే చెప్పడం జరిగింది. సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ అధికారాలనే హైజాక్ చేసేసి..,గ్రామ పంచాయతీ లు తీసుకున్న నిర్ణయాలు ఈరెండు శాఖలకు చుట్టుకోవడం ఖాయమనే భావనలు సీనియర్ ఆఫీసర్లనుంచే వ్యక్తమవుతున్నాయి. అదొక అంశం. అదెలాగూ "ప్రొసీజర్స్ డీవియేట్" చేసినందుకు శాఖాపరమైన చర్యలు తప్పవు. ఎందుకంటే..,ఎవరికైతే బిల్లుల బకాయిల చెల్లింపు కావాల్సి ఉన్నదో..,వారే దీనికోసం పాకులాడతారు. అందువల్ల తప్పించుకునే అవకాశం ఉండదు. ఇదిలా ఒవైపు సాగుతుండగా..,గ్రామ పంచాయతీకి ఇప్పుడు ఇంకో చిక్కొచ్చిపడింది. రైతు సంఘ నాయకులు చెన్నూరి.రామకృష్ణ మరో బాంబు పేల్చారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన కొందరు పత్రికలవారితో ఫోన్‌లో మాట్లాడారు. అసలు అశ్వారావుపేట పట్టణంలో "ఆక్రమణల తొలగింపు" కార్యక్రమమే నిర్వహించలేదని, ఆపేరుమీద బోగస్ బిల్లులు డ్రా చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇది ఇప్పుడు చాలా ఆసక్తికర అంశం.

**ఆక్రమణలు తొలగిస్తే ఆనవాళ్ళేవి ?**

చెన్నూరి.రామకృష్ణ చేస్తున్న ఆరోపణలను గమనిస్తే..,అందర్నీ ఆలోచింపజేసేవిధంగా ఉన్నాయి. ఆయనేమంటారంటే..,ఆయన మాటల్లోనే చూస్తే..," అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీలో గత కొద్దిరోజులుగా, ఆక్రమణల తొలగింపు కోసం చేసిన ఖర్చు తాలూకు బిల్లులంటూ రభస జరుగుతున్నది. ఎప్పుడో 2020 లో ఈ పనులు చేశారంటున్నారు. భద్రాచలం-జంగారెడ్డిగూడెం-ఖమ్మం మార్గంలో పలు వ్యాపారసముదాయాల ముందు పేరుకుపోయిన దురాక్రమణలను తొలగించి, ట్రాఫిక్ సమస్యను నివారించామన్నారు. ఇందుకోసం రూ.10లక్షల మంజూరీలన్నారు. ఇందులో సగం పేమెంట్ చేసేశామన్నారు. మరి ఇంతా చేసిన తరువాత, ఎవరైనా సరే ఇప్పుడు అశ్వారావుపేట రండి చూద్దాం. గ్రామ పంచాయతీ-ఆర్అండ్‌బి కలిసి చేశామంటున్న ఆక్రమణల తొలగింపుల కనీస ఆనవాళ్ళు లేవు. దుకాణాల ముందు ఎక్కడి షెడ్లు అక్కడే ఉన్నాయి. ఎక్కడ పోగుపడ్డ మట్టి అక్కడే ఉన్నది. అంటే రూ.5లక్షల చిల్లర నిధులను అప్పనంగా తినేశారని తాను ఆరోపిస్తే ఏ సమాధానం చెబుతారు. దీనిపై తాను స్వయంగా పట్టణ పౌరుడి హోదాలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయబోతున్నాను"..., ఇది ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్. దీన్ని కాదంటే ఒక సమస్య, అవునంటే అంతా సమస్య. చాలా రంజుగా ఉంది. ఏం జరుగుతుందో చూద్దాం. అసలు పనులే చేయకుండా బిల్లులు డ్రా చేశామని చెప్పలేరు. అది అసంభవం. లేదు..,లేదు..,చేశాముకానీ, ఎవరి బిల్లులు వాళ్ల తీసేసుకున్నాక, తిరిగి వ్యాపార సముదాయాల వద్ద ఆక్రమణలు యదావిధిగా వచ్చాయనీ చెప్పలేరు ఇలా చెబితే..,ఆక్రమణలు మొదలయినప్పుడు అడ్డుకోకపోవడం కూడా పంచాయతీది తప్పవుతుంది. లక్షలాది రూపాయల పంచాయతీ ధనాన్ని "ఆక్రమణల తొలగింపు అనే ఓ విఫల ప్రయత్నానికి" తగలేసినట్లవుతుంది.

**తనకింకా బిల్లులు రావాలంటున్న ఎర్త్‌మూవర్ :**

ఈసమస్యలన్నీ ఇలా నలుగుతుంటే..,గోరుచుట్టుమీద రోకలిపోటు మాదిరి సంపంగి.రామాంజనేయులు అనే ఒక ఎర్త్‌మూవర్ మళ్ళీ తెరమీదికొచ్చారు. తనకింకా రూ.1.50 లక్షలకు పైగా పేమెంట్ రావాలని, తనవద్ద ఇందుకు సంబంధించి లెక్కలన్నీ ఉన్నాయంటూ ఆయన కొందరు పత్రికలవారికి తెలిపారు. తాము ఫైనాన్స్‌లమీద ఆధారపడి జెసిబిలు, డోజర్లు, కొనుక్కుని ఇలా పనులు చేసి "ఈఎంఐ" లు చెల్లించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రెండేళ్ళనుంచీ బకాయిలు పెడితే పేదలం ఎలా బతకాలని ఆయన నిలదీశారు. తక్షణం తన బిల్లుని చెల్లించకపోతే..,తాను కలెక్టర్‌ని అబ్యర్థిస్తానని చెప్పారు. ఇలా పంచాయతీవారు ఎంతమందికి బకాయి ఉన్నారో..,అంతా గందరగోళంగా ఉన్నది. ఈ వ్యవహారం రోజురోజుకీ ముదిరి పాకాన పడుతున్నది. పంచాయతీ తీర్మానం తరువాత, పిఆర్ వారు ఎగ్జిక్యూషన్ చేయడానికి తిరస్కరించిన దగ్గర్నుంచీ, అసలు దీని ప్రొసీజర్ ఏమిటి ? ఓ ఆర్అండ్‌బి కిందిస్థాయి ఉద్యోగి చెప్పినట్లు "బిట్లుకింద" విడగొడితే, అందుకు పంచాయతీ తీర్మానం లేకుండా, ఏవిధంగా మెజర్ చేశారు ? ఎంబిల్లో నామినేషన్స్ లేకుండా ప్రత్యేకమైన వ్యక్తులకు బిల్లులు ఎలా చెల్లించారు ? అనే అంశాలన్నీ వెలుగులోకి రాబోతున్నాయి.

# అన్ని కులాలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- అన్ని వేళల పెరిక సంఘానికి అండగా ఉంటా

-మణుగూరు పెరిక సంఘం ఆత్మీ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ రేగా




మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్11:

అన్ని కులాల ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని, అన్ని వేళల పెరిక సంఘం అభివృద్ధికి అండగా ఉండి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం తొగ్గూడెంలోని సమ్మక్క సారక్క ఆలయం వద్ద పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. పెరిక సంఘం అభివృద్ధికి తన సహకారం అన్ని వేళలా ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం పెరిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, జడ్పీటీసీ పోశం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో నూతన ఉత్సాహం.!

## డీసీసీగా పొదెం వీరయ్య నియామకం పట్ల హర్షం

కరకగూడెం,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరకగూడెం మండల కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో మండల ర్యాలీ నిర్వహించారు.అనంతరం బాణాసంచా కాల్చారు.ఈ సంధర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ..టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ నూతన జవసత్తువలు నింపుకొని,రెట్టింపు ఉత్సాహంతో పట్టాలెక్కి పరుగులు పెట్టేందకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.ఎన్నికల కోసం కాకుండా పార్టీ శ్రేణుల్లో భరోసా నింపి బలోపేతమే లక్ష్యంగా నవనిర్మాణం దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. మిట్టపల్లి నితిన్,చందా రత్తమ్మ,నాగ బండి వెంకటేశ్వర్లు,కునుసోత్ సాగర్.చందా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మట్టి'పుష్ప'



నా మాటకు తీరుగేలేదు..
అంటూ ప్రగల్బాలు
కీలకశాఖల ఔధార్యంతో....
మండలంలో యధేశ్చగా
సాగుతున్న ఎర్రమట్టి దందా

దమ్మపేట రూరల్ ,డిశంబర్11 ప్రభాతవార్త :

మండలంలో ఉన్న రెండు కీలకశాఖల అధికారులను తన గుప్పెట్లో ఉంచుకొని, తన మాటకు ఎదురేలేదంటూ అర్ధరాత్రి, అపరాత్రి తేడా లేకుండా యదేశ్చగా ఎర్రమట్టి తోలకాలు మండలంలో జోరుగా సాగుతున్నాయి. ఎక్కడ ప్రభుత్వ భూమి కనిపించినా సరే... అవసరమైతే రాజదాని లెవల్ లో ప్రజా ప్రతినిధులు తమకు తెలుసునంటూ, ' ఎవరొచ్చి అడుగుతారో చూద్దాం ' అనే ధోరణితో ఇష్టారాజ్యంగా అక్రమ ఎర్రమట్టిని దోచుకుంటున్నారు. ఈ విషయమై గత నాలుగు రోజులుగా మండలంలో హాట్ టాపిక్ నడుస్తుంది. ఇప్పటి వరకు మనం గంధం చెక్కల స్మగ్లర్ల పేర్లు, రియల్ ఎస్టేట్ దందాలు, గనుల అక్రమ వ్యాపారాలు వంటి స్మగ్లింగ్ వ్యాపారుల గురించి వినే ఉంటాం. కానీ ఈ ఎర్రమట్టి దందా స్మగ్లర్ల గురించి తెలుసుకోవాలంటే ' మట్టిపుష్ప' కథనం చదవాల్సిందే. ఈ ప్రాంతంలో ఎక్కువశాతం ఎజేన్సీ గిరిజన ప్రాంతం ఐనందున ఇక్కడ వ్యాపారాలు చేయాలంటే తప్పనిసరిగ్గా ఏజెన్సీ అనుమతులు ఉండాలి .కానీ అవేమీ కొన్ని వ్యాపారాలకు, వ్యవసాయాలకు పట్టవు మరి.ఎందుకంటే రెండు కీలకమైన శాఖలు తన గుప్పెట్లో ఉన్నాయంటూ తక్కువ కౌలుకు భూములు సాగు పేరుతో తీసుకోవడం, వాటిలో ఉన్న ఎర్రమట్టిని తనకు అనుకూలమైన వారికి ఎర్రమట్టి సరఫరాగా విక్రయించడానికి వాడుకోవడం మండలంలో పరిపాటిగా మారింది. మండలంలో దాదాపుగా 2000 నర్సరీలు ఏర్పాటు చేశారు. వీటిని పెంచడానికి తప్పనిసరిగ్గా నాణ్యమైన ఎర్రమట్టి కావాలి. దీనిని పట్టపగలే త్రవ్వుకోవడానికి కొందరు యువకులు ముఠాలుగా చేరి తనకేమీ అడ్డులేదు, ఎవరైనా వస్తే అంతాభాధ్యత నాదే అంటూ కొందరి నర్సరీ యజమానుల నుండి దర్జాగా వసూళ్ళకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఐతే వీటి వెనుక అసలు పుష్ప ఎవరంటే , తెలరచాటున ఉండి గల్లీ నుండి డిల్లీ వరకు అందరుతెలుసు, ఎవరైనా ఏమైనా అంటే నా దగ్గరకు తీసుకురమ్మంటూ ప్రగల్బాలు పలుకుతూ పబ్బం గడుపుకుంటూ జెసిబీలను మట్టి త్రవ్వకాలకు పంపుతున్నట్లు మండలంలో చర్చలు జరుగుతున్నాయి. మట్టి కేవలం నర్సరీలకే కాదు సుమీ.. ఇళ్ళలో మేరువలు చేసేందుకు, రోడ్లకు, పునాదులకు ఉపయోగిస్తూ అక్రమంగా త్రవ్వకాలకు శ్రీకారం చుడుతున్నారు. ఐనా గానీ పట్టించుకోవాల్సిన మండల స్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కుల వ్యాపారాలు మూడు జెసిబీలు - ఆరు ట్రక్కులు గా సాగుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. కథనాలు ఎన్ని ప్రచురించినా , కదానాయకుడిని ఏమీ చేయలేరు.. ఎందుకంటే ,, 'మట్టి పుష్ప ' కథా అని పెదవి చాటేస్తున్నారు. అధికారులు ఏమాత్రం అధుపులోకి తెస్తారో వేచి చూడాలి మరి.

# ఉదయపు నడకతో సంపూర్ణ ఆరోగ్యం

**పెవిలియన్ గ్రౌండ్ మొక్కల సంరక్షణకు రూ. 3లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ నామా**

**ఖమ్మం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త) :**

ఉదయకాలపు నడకతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని, మన ఆరోగ్యంగా ఉంటే మన కుటుంబాలు సంతోషంగా ఉంటాయని ఎంపీ నామా నాగేశ్వరారావు అన్నారు. ఆదివారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లోని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ ఆధ్వర్యంలో మొక్కల సంరక్షణకు రూ. 3లక్షలతో ఏర్పాటు చేసిన పైపులైన్‌ను నగర మేయర్ పూనకొలు నీరజ, కార్పొరేటర్లు బుడిగం శ్రీనివాస్, పాలెపు విజయలతో కలిసి ఎంపీ నామా నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నామా



నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. నేడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నవారు కోటీశ్వర్లతో సమానమన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని అది నడక ద్వారా సాధ్యమన్నారు. పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు వాకర్స్‌కు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. అనంతరం నామా నాగేశ్వరరావు షటిల్, బ్యాట్‌మెంటన్ కోర్టును ప్రారంభించి మేయర్‌తో కలిసి షటిల్ ఆడి ఆనందింపజేశారు. పెవిలియన్ వాకర్స్ కమిటీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చుతూ, బోకేలు, పూలు, శాలువాలతో నామా నాగేశ్వరరావు, మేయర్ నీరజ, కార్పొరేటర్లు పాలెపు విజయ, బుడిగం శ్రీనివాస్‌లను రోటరీక్లబ్ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం వాకింగ్ ట్రాక్ వెడల్పు వాష్ రూమ్స్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ కమిటీ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్, సభ్యులు కొండమీద వెంకట్, రాకం శ్యామ్‌బాబు, దుర్గేష్, శంకర్, సుదర్శన్, దామోదర్‌రెడ్డి, మంగ, నీరజ, రాణి, బుర్రి ఇందిరా, ముత్తయ్య, కోటయ్య, రోటరీక్లబ్ సభ్యులు సాంబశివరావు, ఏకాంబరరావు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## అలనాటి జ్ఞాపకాలు... గుర్తుకొస్తున్నాయి...

**ఘనంగా మాంట్‌ఫోర్ట్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త) :**

ఖమ్మం మాంట్‌ఫోర్ట్ పాఠశాల 1981-82 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూనే,గోవా, కాకినాడలతో పాటు ఇతర సుదూర ప్రాంతాలలో వివిధ హోదాల్లో స్థిరపడిన ఆనాటి తీపి గుర్తులను గురుతనత చేసుకున్నారు. అదే విధంగా హహోదాలను మరిచి విద్యార్థులుగా మారిపోయి ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అప్పటి ప్రిన్సిపాల్, అధ్యాపకులు నేర్పిన క్రమశిక్షణ, సత్ప్రవర్తనలే తాము ప్రస్తుతం వివిధ హోదాల్లో స్థిర పడటానికి కారణమన్నారు. వారి ఋణం తాము ఎన్నటికి తీర్చుకోలేనిదన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఒకరినొకరు సహకరించుకోవాలని తీర్మానించారు. 1981682 10వ తరగతి బ్యాచ్ మాంట్‌పోర్ట్ పాఠశాల విద్యార్థులు గుండాల (ఆర్‌జేసీ) కృష్ణ, భవాని, శ్రీనివాస్, ఉత్తంకుమార్, బాలశౌరీ, గుడ్ల శ్రీనివాస్, చంద్రశేఖర్, నట్వర్లాల్, పాల్‌మ్యాథ్యూస్, నాగరాజు, సూర్యనారాయణ పాల్గొన్నారు.



# ఎస్‌బిఐటీలో ముగిసిన పైతాన్ ప్రాంగణ నియామక శిక్షణ

**ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త) :**

ఖమ్మం ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఈయర్ విద్యార్థులకు పైతాన్ ప్రాంగణ నియామకాలపై గత 5రోజులుగా కళాశాల ప్రాంగణంలో అందిస్తున్న శిక్షణ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ... ఆర్థిక మాంద్యం ప్రభావం చూపి ప్రస్తుత తరుణంలో తమ కళాశాల విద్యార్థులు పలు బహుళజాతి కంపెనీలకు ఎంపిక అవుతూ తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. వారికి మరిన్ని అవకాశాలు అందడం కోసం ఇలాంటి శిక్షణలు ఉపయోగపడతాయని ఆయన వివరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి దాత్రి మాట్లాడుతూ.... విద్యార్థులు విధిగా కళాశాలలకు హాజరౌతూ యాజమాన్యం అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని



సూచించారు. ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థుల లక్ష్యం నెరవేరేందుకు ఇటువంటి శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం సృజనాత్మక శిక్షణ అందిస్తున్న శిక్షకుడు శేష్‌సైన్‌ను కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పైతాన్ కార్యక్రమం శిక్షకుడు శేష సైన్, డైరెక్టర్లు డా॥ ఎవివి శివప్రసాద్, డా॥ జి సుభాష్‌చందర్, ప్రవీణ్‌కుమార్, హెచ్‌వోడిలు డా॥ చరణ్‌సింగ్, జి రవి, సురేష్, టీపీవోలు, ఎ మల్లికార్జున్, ఎన్ సవిత తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు ఐక్యంగా ఉద్యమించాలి

**ఖమ్మం, డిసెంబర్ 11, (ప్రభాతవార్త) :**

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్సీ జిల్లా కొత్త కమిటీని ఏర్పాటు చేసే ఉద్దేశ్యంతో ఇప్పటివరకు కొనసాగిన జిల్లా కమిటీని రద్దు పరుసూనత ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త కమిటీ ఏర్పడే వరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నర్సయ్యకు జిల్లా బాధ్యతలు అప్పగించారు. నూతన కమిటీ త్వరితగతిన రాష్ట్ర అధ్యక్షుని సంప్రదింపులతో ప్రతిపాదనలను పంపవల్సిందిగా కోరారు. ముదిరాజులు ఐక్యంగా ఉద్యమించాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెబోయిన జగన్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకటనర్సయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాపు వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సహదేవ, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హన్మంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శ్రీనివాసరావు, ప్రతాపు రామనాథం, డా॥ శీలం పాపారావు, బొమ్మకంటి సైదులు, పగడాల మల్లేశం, అక్కి కోటయ్య, కొప్పెన జానకిరామయ్య, కొప్పెర వెంకటనర్సయ్య, పగడాల అనంతరాములు, నర్ర శేషయ్య, పడిసబాయిన రమేష్, పందుల ఉపేందర్, గాదె రాంబాబు, దంతాల నర్సింహారావు పాల్గొన్నారు.

# అమ్మో.. యాసంగి

**భారీగా పెరిగిన పెట్టుబడులు**

**రెట్టింపైన యంత్రాల ధర,కూలీల ఖర్చు**

**ఆర్థిక సమస్యలో అన్నదాతలు**

**కరకగూడెం,(ప్రభాతవార్త):**

ప్రస్తుత యాసంగి రైతన్నలను ఆర్థిక సమస్యల్లోకి నెట్టి వేస్తుంది.గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపయ్యాయి.ఒక వక్క పెట్టుబడులు పెరగడం,మరో వక్క పంటలకు తెగుళ్ళ,చీడపీడలు సోకడం.ఇంకోపక్క అసలు పంటను కొనుగోలు చేస్తారో లేదో తెలియక అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.భారీగా పెరిగిన పెట్టుబడులతో రైతులు ప్రధానంగా సన్న, చిన్నకారు, మధ్యతరగతి రైతుల పరిస్థితి దయనీయమైంది. ప్రస్తుతం యాసంగి జోరందుకున్న నేపథ్యంలో వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరగటంతో రైతులు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు.వరినాట్ల నుండి దాదాపు అన్నింటలూ సాగుకు పెద్దఎత్తున ఖర్చు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రధానంగా నారుమడి,పోలం దున్నడానికి, చదును చేయడం,నాట్లు వేయడం, విత్తనాలు,



కలుపుమందు, కలుపు తీయడం, డీఏపీ, జింక్, గుళికలు, యూరియా, మందుల పిచికారీ, కోతలకు పెద్ద ఎత్తున ఖర్చు అవుతుందని లెక్కలు కడుతున్నారు.దీనికి తగినట్లుగా ఇనుము ధరలు పెరగడం,కూలీల కొరత,డీజీల్ ధరల పెంపుతో రవాణా చార్జీలు అధికమై,వ్యవసాయ సామాగ్రి ధరలు పెరిగాయి.ఇనుము ధర గతేడాదితో పోల్చితే టన్నుకు 22 వేల రూపాయలకు పెరిగింది.ప్రస్తుత వ్యవసాయం ఎక్కువ మంది రైతులు ట్రాక్టర్ ఆధారిత పరికరాలతో చేస్తున్నారు. వీటికి విడి సామాగ్రి బోల్టులు,పాయింట్లు,పిన్నులు,కర్రలు,నాగళ్ళ ధరలతో పాటు పవర్‌టిల్లర్,విత్తనగొర్రు,గుంటక రోటివేటర్ చదును చేసే పరికరాలు,కలుపు తీసే యంత్రాల ధరలు సైతం భారీగా పెరిగాయి.కాగా నాగలి సెట్టుకు వేసే పాయింట్లు గత ఏడాది 500 రూపాయలు ఉండగా ప్రస్తుతం 1000 రూపాయలు,బొచ్చుల ప్లేటు 1100 రూపాయలు ఉండగా అది 2 వేలు,రూ 23వేలు ఉండే గోర్రు సెట్టు 36వేలు,500 రూపాయలు ఉండే నాగలి కర్రలు 1000 రూపాయలు,3200 రూపాయలు ఉండే పాయింటు బోర్డులు(50 కేజీల బస్తా)4200 రూ,42వేలు ఉండే సీడ్ డ్రిల్ రూ.48 వేలరూపాయలు,85వేలు ఉండే పవర్ వీడర్ రూ.98వేలు,రూ. 1,06,000 ఉండే రోటోవేటర్ రూ.1,20,000,9 చెక్కల గొర్రు గత ఏడాది 30 వేల రూపాయలు ఉండగా ప్రస్తుతం 40 వేలరూపాలకు భారీగాపెరిగాయి .మరోపక్క ప్రస్తుత యాసంగి పంటల సాగులో కూలీల కొరత పెద్ద సమస్యగా తయారవుతుంది. సాగు విస్తీర్ణం పెరిగేకొద్ది కూలీల లభ్యత బాగా తగ్గుతోంది.జిల్లాలోని అన్నిప్రాంతాల్లోను వరినాట్లు వేయడానికి కూలీలు దొరకడం లేదు.మరికొన్ని ప్రాంతాల్లో ఒక్కోకూలీ రోజుకు 500 రూపాయలు నుండి 700 వందల రూపాయల వరకు అడుగుతున్నారు.ఇక యంత్రాలను ఉపయోగిస్తే వాటికి డీజిల్ ధరలు,డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె పెంచడం తప్పడం లేదని,సంబంధిత యజమానులు చెబుతున్నారు. యంత్రాలు ఉంటేనే సాగు ముందుకు వెళ్లే పరిస్థితి నెలకుంటుందని చెబుతున్నారు.ఈ పరిస్థితుల్లో రైతులకు ప్రధానంగా చిన్న,సన్న,మధ్యతరగతి వర్గాలవారికి యాసంగి సాగు చేయడం తలకు మించిన భారంగా తయారైంది..

## అయితం వెంకటేశ్వర్లుకి భట్టి నివాళులు

**దశదిన కర్మలో పాల్గొన్న భట్టి**

**కార్పొరేషన్ (ప్రభాతవార్త) :**



స్వాతంత్ర సమర యోధులు, కాంగ్రెస్‌పార్టీ సీనియం నాయకులు అమరజీవి అయితం వెంకటేశ్వర్లుకు సీఎల్పి లీడర్ మల్లు భట్టి విక్రమార్క నివాళులు అర్పించారు. ఆదివారం అయితం వెంకటేశ్వర్లు దశదిన కర్మలో పాల్గొన్న భట్టి ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌అధ్యక్షులు దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్‌రావు, పీసీసీ సభ్యులు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, బుల్లెట్ బాబు తదితరులున్నారు.




## పొదెం వీరయ్య నియామకం పట్ల హర్షం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా రెండవ సారి భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను నియమిచడం పట్ల దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. మండలం పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు లంక శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 5 నియోజకవర్గలలో వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు. పొదెం వీరయ్య నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బల పరుస్తుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామరావు, వేమనరెడ్డి, శ్రీరాపు అప్పాలరెడ్డి, పీలక వెంకటరమణరెడ్డి, దర్శి సాంబశివరావు, కొడి చంటిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా పునర్వసు కళ్యాణం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్ర స్వామి వారి పునర్వసు కళ్యాణం ఆదివారం వైభంగా జరిగింది. శ్రీరాముని జన్మ నక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం రోజున శ్రీసీతారాముల వారి కళ్యాణాన్ని పర్ణశాల దేవాలయంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దేవాలయ ఆవరణలో ఉత్సవ మూర్తులకు కళ్యాణాన్ని వేద పండితులు శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. విశ్వక్సేన పూజ పుణ్యాహ వచం, రక్షబంధనం, యువస్త్ర దారణ, యజ్ఞపవీత దారణ, స్వామివారి అమ్మవారి ప్రవారాలు. మహా సంకల్పం జిలకర్ర బెల్లం మాంగళ్య పూజ, మాంగళ్య దారణ, మంత్ర పుష్పము, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. పర్ణశాలకు వచ్చిన భక్తులతో పాటు చుట్టూ పక్క గ్రామాలకు భక్తులు అధిక సంఖ్య పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కిషోర్, ఆలయ ఇన్చార్జ్ ప్రసాద్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ దుకాణాలు లేకపోవడంతో ప్రశాంతంగా భద్రాద్రి పట్టణం

**-బెల్ట్ షాపులు శాశ్వతంగా బంద్ చేయాలి**

**-సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్**

భద్రాచలం ప్రభాతవార్త:



గత నాలుగు రోజులుగా భద్రాచలం పట్టణంలో మద్యం బెల్ట్ షాపులు బందు కావడంతో భద్రాచలం పట్టణం ప్రశాంతంగా ఉందని, అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా మద్యం అమ్మే బెల్టు దుకాణాలు మూసివేయడం హర్షించదగ్గ విషయమని, అధికారులు భవిష్యత్తులో కూడా బెల్టు షాపులు ప్రారంభించకుండా కఠిమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ అన్నారు. భద్రాచలం పట్టణంలో మద్యం సిండికేట్ వ్యాపారుల అడ్డగోలుగా గుడి బడి అని తేడా లేకుండా బెల్ట్ షాపులు నిర్వహించారని, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే మద్యం దుకాణాన్ని శాశ్వతంగా మూసివేయాలని అన్నారు. భద్రాద్రి పట్టణం యొక్క గుర్తింపు మసకబారే విధంగా ప్రవర్తించిన బెల్ట్ షాపులపై అబ్కారి శాఖ అధికారులు దాడులు సరైనవే అని అన్నారు. ఇదే పద్ధతిలో భవిష్యత్తులో కూడా బెల్ట్ షాపులు తెరవకుండా ఆబ్కారీ శాఖ అధికారులు కఠినంగా ఉండి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బల్లా సాయికుమార్, కల్లూరి శ్రీరాములు, యువజన సమాఖ్య నాయకులు కొలిపాక శివ, యువజన సమాఖ్య నాయకులు దారపునేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండల మున్నూరుకాపు కమిటీ ఎన్నిక

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడం మండల మున్నూరుకాపు సమావేశం మండలంలోని చిన్నబండిరేవు గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ఆ సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వల్లల ప్రసాద్, భద్రాచల నియోజకవర్గ ఇన్చార్జ్ డి.వెంకటేశ్వర్లు, మున్నూరుకాపు ఉద్యోగుల సంఘం బాధ్యుడు బండి వినోద్‌క్రాంతి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల మున్నూరు కాపు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా పూదోట సూరిబాబు, కొమ్ము బాలకృష్ణలతో పాటు ఉపాధ్యక్షులుగా ప్రతివడ జగదీష్, ఎడ్ల అప్పారావు, జాయింట్ కార్యదర్శులుగా టి.ఎసుబాబు, కొమ్ము సూరెందర్, ఆకుల వీరమోహన్‌రావు, కొండపల్లి నరేందర్, విద్యసాగర్, వై.ముత్యాలరావు, కోశాధికారిగా కొమ్ము రంజిత్‌లతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికయిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. మండలంలో మున్నురుకాపు సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు జిల్లా నాయకులు జెక్కుల రవికుమార్, దుమ్ముగూడెం మండల నాయకులు ఆకుల రమకృష్ణ, నంది సత్యం, చంద్రశేఖర్, కే.దేవ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారాయితో పట్టుబడితే శిక్షలు మరింత కటినం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట గోడలకు ఖమ్మం ఎక్స్చేంజ్ సీఐ సర్వేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హెచ్చరిక అనే వాల్ పోస్టర్లు అంటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ సర్వేష్ మాట్లాడుతూ.. నాటుసారా, కల్తిమధ్యం, గంజాయి, మాదక ద్రవ్యాలు తదితరములు వినియోగించిన, అమ్మినా, సరఫరా చేసిన ప్రభుత్వ ఆదేశాల మేరకు 6 నెలల నుండి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించడానికి నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఎవరు పట్టుబడ్డ శిక్షలు కటినంగా ఉంటాయి అని, మీ గ్రామాలలో ఇట్టి నిషేధిత అమ్మకాలు జరిగితే సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగతుంది అని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో బూర్గంపహాడ్ మండల కేంద్రంలోనే హానికర గుడుంబా తయారీ జరుగుతుందని సమాచారం ఉందని, ఇప్పటికైన గుండుబాను నిలిపివేయకపోతే శిక్షలు కటినంగా ఉంటాయి అని ప్రజలకు ఆయన సూచించారు. వారితో పాటు వారి బృందం పాల్గొన్నారు.

## కోరేగడ్డ భూములకు నష్టపరిహారం చెల్లించాలి - జేపీఎస్

చర్ల ప్రభాతవార్త



చర్ల మండలంలోని కోరెగడ్డ భూములను ఎస్సీ, ఎస్టీ, బీసీలు గత 80 సంత్సరాల నుండి సాగు చేసుకుంటూ ఆ భూములే ఆధారంగా జీవిస్తున్నారని జనచైతన్య పరిరక్షక సంఘం(జేపీఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రాయపూడి ఏసురత్నం అన్నారు. ఆనాటి నుండి వీరికి రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా ఆపడం వలన నిరుపేదలుగా మారి పట్టణాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రైతుల పరిస్థితిని గమనించి 1 ఎకరానికి రూ.10 లక్షలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో నిర్వాహితులు కాకర్ల సుందరయ్య, లింగపురం సర్పంచ్ సరియం రాధ, మైపా సొమరాజు, పవన్, సంతోష్, బుల్లిబ్బాయి, మనోహర్, సాయిబాబు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ(పాల్వంచ), బీఎఫ్‌సీ(భద్రాలచం), న్యూస్టార్స్(కొత్తగూడెం) జట్ల విజయం

భద్రాచలం ప్రభాతవార్త:

ఆదివారం ఉదయం ఎవీకే కింగ్స్‌కి పీసీసీ పాల్వంచ మధ్య జరిగింది. మందుగా బ్యాటింగ్ చేసిన ఏవీకే కింగ్స్ జట్టు 42 పరుగులకు 7 వికెట్లు కోల్పోయింది. 43 పరుగల విజయలక్ష్యన్ని కేవలం 3 వికెట్లు కోల్పోయి పీసీసీ లెవెన్ పాల్వంచ గెలిచింది. పాల్వంచ జట్టులోని వినయ్ మానన ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. మధ్యాహ్నం జరిగిన రెండో మ్యాచ్‌లో కొత్తపేట, బిఎఫ్‌సీ భద్రాచలం జట్లు తలపడ్డాయి. ముందుగా బాటింగ్ చేసిన కొత్తపేట జట్టు 7 వికెట్లు కోల్పోయి 120 పరుగులు చేసింది. ఈ జట్టులోని పవన్ 23, సంపత్ 26, చైతన్య 19 పరుగుల చేసారు. 121 పరుగుల లక్ష్యంలతో బాటింగ్ చేసిన బిఎఫ్‌సీ జట్టు 7 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. ఈ జట్టులోకి పీ.కిరణ్ మాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. సాయంత్రం జరిగిన మ్యాచ్‌లో న్యూస్టార్స్ కొత్తగూడెం, సీజీ లెవెన్ భద్రాచలం జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం జట్టు 8 వికెట్లకు 90 పరుగులు చేశారు. 91 పరుగల విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేసిన సీజీ లెవెన్ జట్టు 6 పరుగుల తేడాతో ఓడిపోయింది. మాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా యాకుబ్ పాషా ఎంపికయ్యాడు అని నిర్వాహక కమిటీ తెలిపారు.



# నిర్వాసితులకు సత్వర న్యాయం చేస్తాం

**-సింగరేణి డైరెక్టర్‌తో ఎమ్మెల్యే సమీక్ష**



**భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త**
ఓసీపీ భూనిర్వాసితులకు యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్ అండ్ పీపీ) పి బలరాం అన్నారు. భూపాలపల్లి ఏరియా పర్యటనకు ఆదివారం వచ్చిన డైరెక్టర్ బలరాం ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుతో కలిసి నూతనంగా నిర్మిస్తున్న క్వార్టర్స్ పురోగతి, కేటికే ఓసీపీ పనులను పరిశీలన చేశారు. అనంతరం కాకతీయ అతిధి గృహంలో సమీక్ష నిర్వహించగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని గడ్డిగానిపల్లి, ఆకుదారివాడ, జంగేడు, కొండంపల్లి గ్రామాల నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించటంతో పాటు సదూపాయలను కల్పించుటకు చర్యలు తీసుకోవాలని సింగరేణి డైరెక్టర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ నిర్వాసితుల సమస్యలను సీఎండీ దృష్టికి తీసుకుపోయి త్వరలో పరిష్కారం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సమీక్షలో డైరెక్టర్ మాట్లాడుతూ 8 ఇంక్లయిన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న రామప్ప కాలనీలో నిర్మాణంలో గల క్వార్టర్స్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. భూపాలపల్లి ఏరియాలో కంపనీ నిర్దేశించిన లక్ష్యాలను చేదించుటకు తగు ప్రణాళికలను సిద్ధం చేసుకొని ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. ఉత్పత్తి పెంచటానికి ఉద్యోగులంతా సమిష్టి కృషి చేయాలని, ఉత్పత్తి సామార్థ్యంను పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిఎం క్వాలిటి కవీంద్ర, డిజిఎం సివిల్ సత్యనారాయణ, ఏరియా సర్వే ఆఫీసర్ రాజగోపాల్, ఎస్టేట్ ఆఫీసర్ కుమారస్వామి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మహ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.

## నేడు మండలపరిషత్ సమావేశం

భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త
భూపాలపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించటం జరుగుతుందని ఎంపిడివో అనిల్‌కుమార్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## పసిపాప విక్రయంపై ప్రచారం..!

**నెక్కొండ, డిసెంబర్ 11, ప్రభాతవార్త**
నెక్కొండ మండలంలోని గిరిజనతండాకు చెందిన ఓ గిరిజన దంపతులకు ఇటీవల కాలంలో మహబూబాబాద్ జిల్లాలోని ఓ ఆసుపత్రిలో అమ్మాయి జన్మించడం జరిగింది. ఓ వ్యక్తికి విక్రయించినట్లు కూడా మండలంలో ప్రచారం జరుగుతుంది. నెల రోజుల క్రితం ఆ పసిపాపను అమ్మినట్లు మండలంలో సోషల్ మీడియాలలో చెక్కర్లు కొడుతోంది.

## సీఐటియు నూతన కమిటీ ఎన్నిక





**భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీఐటియు నూతన కమిటీని జిల్లా మహాసభల్లో ఎన్నుకున్నారు. పట్టణంలో జరిగిన మహాసభల సందర్భంగా సీఐటియు జండాను కంపేటి రాజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్య అతిధిగా హాజరు కాగా కమీటీ ఎన్నిక జరిగింది. జిల్లా అద్యక్షుడుగా కంపేటి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా చెన్నూరి రమేష్ ఎన్నికయ్యారు.

## పిఆర్‌టియు జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం సింగరేణి కార్మిక భవనంలో పిఆర్‌టియు తెలంగాణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర నాయకులు మన్నె చంద్రయ్య, ఎన్నికల అధికారిగా వాంకుడోతు జ్యోతి వ్యవహరించారు. ఈ సమావేశంలో జిల్లా అద్యక్షుడుగా రాచర్ల శ్రీనివాస్, సహా అద్యక్షులుగా మంద రమేష్, ఉపాద్యక్షులుగా వేల్పుల సాగర్, మంగళపల్లి చిరంజీవి, బండారి కుమారస్వామి, జిల్లా మహిళా ఉపాద్యక్షురాలిగా యస్ కరుణశ్రీ, ప్రధాన కార్యదర్శిగా పసుల శంకర్, కార్యదర్శులుగా మేకల సంతోష్, కురుసం అశోక్, గంట రామక్రిష్ణ, బి మంజులలు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సమావేశంలో పలు తీర్మాణాలు చేశారు. సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను తక్షణమే అమలు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రమోషన్‌లతో కూడిన బదిలీలను వెంటనే చేపట్టాలని, 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాద్యాయులకు న్యాయం చేయాలని కోరారు. బదిలీల ద్వారా ఏర్పడిన ఖాళీలను త్వరితగతిన డీఎస్సీ ప్రకటించి భర్తీ చేయాలని, నిలిచిపోయిన స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న సప్లిమెంటరీ బిల్లులను మంజూరు చేయాలని, పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం గురించి ఉపాద్యాయులపై ఉన్న ఒత్తిడిన తగ్గించాలని, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాద్యాయుడు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. నాయకులు దావు రమేష్, రావులకార్ వెంకటేష్, రవి, మంద రమేష్, శంకర్, రఘునందన్, శ్రీపాల్, రాపర్తి రాంబాబు, శ్యాం పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

**-పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

**భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త**
గోవింద నామస్వరణల మద్య ఎంతో శాస్రోపేతంగా జరిగిన శ్రీ భూలక్ష్మి సమేత వేయినామాల వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగింది. వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం మళయాళసద్గురు గీతాంజలి పీఠాధిపతి శ్రీ విష్ణు సేవానందస్వామి దివ్య ప్రవచనాల మద్య కార్యక్రమం గోవింద నామస్వరణల మద్య నిర్వహించారు. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే చోట అయిదు దేవతలను భక్తులు దర్శించుకోవటం చాలా సంతోషకరమన్నారు. దాదాపు మూడు రోజులు పాటు కన్నుల పండువగా జరిగిన ప్రతిష్ట కార్యక్రమంకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను తిలకించటం జరిగిందని కొనియాడారు. భూపాలపల్లి ప్రాంత ప్రజల కోసం మరో వెంకటేశ్వరస్వామి ఆలయంను నిర్మించటం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం ఆలయ ఆవరణలో జరిగిన అన్నదాన కార్యక్రమంను గండ్ర దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, కౌన్సిలర్‌లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



అధిక సంఖ్యలో హాజరయ్యారు. అదే విధంగా వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంకు ప్రజా సేవకుడు కేవిరాంనర్సింహారెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట ఆర్ఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కే శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తోటి కార్మికుల కష్టాల పరిష్కారంలో ముందుండి పోరాడిన వ్యక్తి తిరుపతి

**-సంతాపసభలో ఎంఎల్ఏ, టీబీజీకేఎస్ నాయకులు**



**భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త**
భూపాలపల్లి ఏరియా కార్మిక వర్గంకు వెన్నంటి ఉండి వారి కష్టాల్లో ముందుండి పోరాడి సాధించిన వ్యక్తి కొక్కుల తిరుపతి అని ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, టీబీజీకేఎస్ రాష్ట్ర అద్యక్షులు బి వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. భూపాలపల్లి పట్టణంలో ఇటివల మృతి చెందిన టీబీజీకేఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కులతిరుపతి సంతాపసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన వారు ఆయన మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంకు భూపాలపల్లి ఏరియాకు చెందిన టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తించుకుంటూ బోరున విలపించారు. ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అతిధులు మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో యూనియన్ పటిష్టత కోసం కొక్కుల తిరుపతి ఎనలేని సేవ చేయటం జరిగిందని, నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించటంలో ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నం సమ్మిరెడ్డి, చల్ల జక్కిరెడ్డి, బడితెల సమ్మయ్య, ఏబూసి ఆగయ్య, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, సదానందం, మెత్కుపల్లి సమ్మిరెడ్డి, మండల శ్రీనివాస్, సుదర్శన్‌గౌడ్, శ్రీపతి ప్రభాకర్, రత్నం అవినాష్‌రెడ్డి, ఆయా గనులకు చెందిన ఫిట్ సెక్రటరీలు, నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి సభాపతి, ఎంఎల్‌సి సిరికొండ మదుూదనాచారి సంతాప సభకు హాజరై కొకు ్కల తిరుపతి చిత్రపటంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్మికులకు తిరుపతి చేసిన సేవలను కొనియాడారు.

## బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

**-ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య**

**భూపాలపల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కొనసాగుతున్న మోది ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి రావటం కోసం బడా పెట్టుబడి దారుల సహకారం తీసుకున్నామన్నారు. అందుకు సహకరించిన వారి కోసం దేశంలోని బొగు బ్లాకులను అదాని, అంబానిలకు అప్పనంగా కట్టబెట్టడం కోసం అట్టి బ్లాకులను బహిరంగ వేలంలో విక్రయించుటకు నిర్ణయించిందని ఆరోపిం చారు. ఈ క్రమంలో సింగరేణికి చెందిన నాలుగు బ్లాకులను బహిరంగ వేలంలో పెట్టడాన్ని నిరసిస్తూ ఇప్పటికే పలుమార్లు పోరాట, నిరసన కార్యక్రమలు చేపటామన్నారు. గుజరాత్ రాష్ట్రంలోనిభధనలకు వ్యతిరేకంగా బొగ్గు బ్లాకులను కేటాయంచటం జరిగిందని, చత్తీస్‌గడ్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ వంటి బీజేపి పాలిత ప్రాంతాల్లో కొలిండియాకు కేటాయంచటం పట్ల కేవలం తెలంగాణకు వివక్ష చూపటం జరిగిందని అన్నారు. టిఆర్ఎస్, బీజేపీ పార్టీ వైరుద్యాల వలన తెలంగాణకు కొంగు బంగారంగా మారిన సింగరేణి మనుగడకు ముప్పు వాటిల్లే ఎటువంటి చర్యలనైన అడ్డుకుంటామని జోగ బుచ్చయ్య ప్రకటించారు.కార్యక్రమంలో డిప్యూటి జనరల్ సెక్రటరి రఘుపతిరెడ్డి, సదయ్య, అశోక్, బి మదుకర్‌రెడ్డి, రాములు, పాల్గొన్నారు.

## ఆర్టిస్ట్స్ అసోసియేషన్ పాల్వంచ అధ్యక్షుడిగా మోత్కూరి

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 11 – ప్రభాతవార్త:**
ఆర్టిస్ట్స్ అసోసియేషన్ పాల్వంచ యూనియన్ అధ్యక్షుడిగా మోత్కూరి రవీంద్రాచారీ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన యూనియన్ ఎన్నికల్లో ఐదు ఓట్ల తేడాతో ఆయన విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడిగా దోమల శ్రీధర్, కాపర్తి రాంబాబులు ఎన్నికయ్యారు.




## ప్రజల అండతోనే ముందుకు సాగుతా.....

### - యంయల్ఏ మెచ్చా

**దమ్మపేట రూరల్ ,డిశంబర్11 ప్రభాతవార్త :**

' ప్రజలే నాకు అండ,ప్రజల అండదండలతోనే ముందుకు సాగుతా ' నంటూ అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు కొద్దిసేపు ప్రభాతవార్తతో మాట్లాడారు. యంయల్ఏ గా ఫలితాలు ప్రకటించి నేటికి నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఆదివారం ఓ ప్రైవేట్ వేడుకలో హాజరైన మెచ్చాతో ప్రభాతవార్త ముచ్చటించగా పలు అంశాలను పంచుకున్నారు. ఖచ్చితంగా ఇదే డిశంబర్ 11, 2018న ఎన్నికల ఫలితాలు ప్రకటించి 13,117 ఓట్లతో అశ్వారావుపేట నియోజక వర్గ ప్రజలు నన్ను తొలిసారిగా శాసనసభ్యునిగా ఎన్నుకొన్నారని అన్నారు. ఆనాటి రోజు తలచుకున్నప్పుడు కళ్ళు చెమర్చుకొంటానని, అప్పటి నుండి నేటి వరకు ప్రజల మధ్యలోనే ఉంటూ ,ప్రజా సంక్షేమ పథకాలను అందించడంలో నావంతు బాగస్వామిని అయినందుకు సంతోషంగా ఉందన్నారు.రాబోయు కాలంలో కూడా ప్రజల అండతో మరికొన్ని కార్యక్రమాలతో ముందుకు సాగుతానని, ఎప్పటి వలె అందరూ ఆశీర్వదించాలని కోరారు. నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్బంలో స్థానిక గాయిత్రీ ఆశ్రమంలో మెచ్చా నాగేశ్వరరావు పేరుతో ప్రత్యేక పూజలు చేశారు. మండల అభిమానులు బాలాజీ సెంటర్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్‌యస్ మండల పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో పదవులతో పెరిగిన జోష్

### మండల అధ్యక్షులు మొగళ్ళపు

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీలో పదవులతో కొత్త కళ వచ్చిందని, జోష్ పెరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పలువురు కాంగ్రెస్ నేతలకు అధిష్ఠానం పదవులను కట్టబెట్టిందని అన్నారు. ఇందులో కొత్తగూడెం నుండి ఎడవల్లి కృష్ణ, పోట్ల నాగేశ్వరావుకు పదవులు లభించా యన్నారు. సత్తుపల్లికి ప్రాతినిధ్యం వహిస్తున్న సంభాని చంద్రశేఖర్‌కు అక్కడ విద్యార్థి ఉద్యమ నాయకులు కోటూరి మానవతారాయ్‌కు టిపిసిసిలో చోటు లభించిందన్నారు. భద్రాచలం నుండి ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఎగ్జిక్యూటివ్ కమిటీలో చోటు దక్కిందన్నారు. అదే సందర్భంగ భద్రాద్రి జిల్లాకు ఆయన మరోమారు అధ్యక్షులయ్యారని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం నుండి ఇటీవల తెరాస నుండి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుకు సరైన ప్రాతినిధ్యం లభించిందని ఆయన టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వేముల భారతి ప్రతాప్, సత్యవరపు తిరుమల బాలయ్య, మాజీ జెడ్పీటిసి అంకత మల్లిఖార్జునరావు, సుంకవల్లి వీరభద్రరావు, బూసి పాండురంగ, జల్లిపల్లి దేవరాజ్, బండారు మహేష్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపి, పిఎంపిల మండల కమిటీ ఎన్నిక

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మండల ఆర్ఎంపి, పిఎంపిల మండల కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. పట్టణంలో జరిగిన ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సత్యవరపు జగదీష్, ఉమ్మడి జిల్లా చిన్ని ఎంఎస్ చిన్ని హాజరు కాగా వారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా తెల్లమేకల కృష్ణారావు, కార్యదర్శిగా ఎస్‌కె వలీ, జాయింట్ సెక్రటరీగా వేల్పుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కందుకూరి శ్రీను, కూరపాటి వెంకటేశ్వరావు, తాతారావు, కోశాధికారిగా ఎస్ చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఊడ ప్రసాద్, పి ప్రసాద్, గోవిందరాజు,






రాము, ఎ శ్రీను, మోహన్ కృష్ణ, జె బాబూరావు, ప్రచార కార్యదర్శిగా పూనెం పుల్లారావు, ప్రేమ్, భగవాన్, పి సుధాకర్, ఎస్‌కె సిలార్, నాగేంద్ర లను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షున్ని, మండల అధ్యక్షున్ని శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో శంకరావు, సతీష్, వెంకటేశ్వరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి జనరల్ సెక్రటరీగా తాటి

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లును కాంగ్రెస్ అధిష్ఠానం పిసిసి జనరల్ సెక్రటరీగా నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు తాటి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పిసిసి జనరల్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానానికి ఆయన ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. నిత్యం ప్రజల మధ్యఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా తాటికి పిసిసి జనరల్ సెక్రటరీగా పదవి రావడం పట్ల అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు, సుంకవల్లి వీరభద్రం, అంకత మల్లిఖార్జునరావు, జల్లిపల్లి దేవరాజ్, పొట్టా రాజులు తదితరులు తాటిని కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## చిన్నారిని ఆశీర్వదించిన సున్నం నాగమణి

**దమ్మపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో జరగిన ఓణీల ఫంక్షన్‌లో పాల్గొన్న



టిపిసిసి సభ్యురాలు, ములకలపల్లి జెడ్పీటిసి సున్నం నాగమణి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. దమ్మపేటకు చెందిన పాత్రికేయుడు తోట మల్లేశ్వరరావు-మంగాదేవి దంపతుల మనుమరాలు మనస్విత ఓణీల వేడుకలో పాల్గొన్న నాగమణి దంపతులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పడియం వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపిపి

**తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 11**

మండల పరిధిలోని నరసింహారావుపేటలో శనక్కాయల నరసింహారావు శ్వాసకోశ సంబంధిత వ్యాదితో హాస్పిటల్‌లో వైద్యం చేయించుకోగా వైద్య



ఖర్చులు నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన రూ. 40వేలు, గోపిశెట్టి ఉష ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్‌లో వైద్యం చేయించుకోగా వైద్యఖర్చులు నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 1,25000, మొత్తం రూ. 1,65,000లు సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య సహకారంతో వచ్చిన ఈ చెక్కులను ఎంఎల్ఏ ఆదేశానుసారం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు వారి గృహాలకు వెళ్లి స్వయంగా అందజేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని నిబద్ధతతో కొనసాగిస్తూ దేశంలోనే ఒక దిక్సూచిగా మారిందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెరాస పార్టీ యువజన సంఘ నాయకులు శనక్కాయల సత్యనారాయణ, నాయకులు సుంకర వెంకటప్పయ్య, సూద వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరిగి చెక్కులు పంపిణీ చేసిన జడ్పిటిసి

**తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 11**

మండలంలో జడ్పిటిసి దిరిశాల ప్రమీల ఆదివారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసారు. సత్తుపల్లి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య హైదరాబాద్‌లో ఉండటంతో ఆయన మంజూరి చేయించిన చెక్కులను ఆయన ఆదేశాల మేరకు ఆమె మ ండలంలోని కుర్నవల్లి, కలకొడిమ, బసవాపురం, రామానుజవరం, కేశవాపురం, లక్ష్మీపురం, ముద్దనూరు తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ చెక్కులను పంపిణీ చేసిందన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జోనైల్ చైర్మన్ దిరిశాల దాసురావు, సర్పంచ్‌లు ఐలూరి లక్ష్మీ, అలేఖ్య, శీలం కోటారెడ్డి, అన్నెం కోటిరెడ్డి, ఎంపిటిసి రావూరి పద్మ, ఆదూరి వెంకటేశ్వర్లు, కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, పాల్గొన్నారు.

# మహాపాద యాత్రకు అనుమతివ్వాలి

**-అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం**

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 11*

వైఎస్ షర్మిళ అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ వైఎస్ షర్మిళ మహాపాదయాత్రకు అనుమతివ్వాలని కోరుతూ ఆదివారం కారేపల్లిలో అంబేద్కర్ సెంటర్ వద్ద గల విగ్రహానికి మండల వైఎస్సార్ టిపి మండల అద్యక్షులు తాళ్లూరి రాంబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ కోఆర్డినేటర ధర్మసోతు రాంనాయక్, నేతలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని తూచ తప్పకుండా పాటిస్తామని అసెంబ్లీసాక్షిగా ప్రమాణం చేసినా తెరాస ప్రభుత్వం నేడు విస్మరించిందని ఆరోపించారు. రాజ్యాంగ ప్రకారం కల్పించిన హక్కుల మేరకు శాంతియుతంగా



పాదయాత్ర చేస్తుంటే అక్రమ కేసులు బనాయించటంతో పాటు అరెస్ట్లు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. వైఎస్ షర్మిళ 3500 కిమీ లకు పైగా మహా పాదయాత్రను కొనసాగిస్తుంటే తెరాస ప్రబు త్వానికి ముచ్చమటలు పడుతు న్నాయ న్నారు. తమ గోడును ఆలకించాలని కోరుతూ డాక్టర్ అంబేద్కర్‌కు వినతి పత్రాన్ని అంద జేస్తు న్నామని చెప్పారు. హైకోర్టు అనుమతి మేరకు పాద యాత్ర కొనసాగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అమరణ దీక్ష చేస్తున్న షర్మిళను బల వంతంగా ఆసుపత్రిలో చేర్పించటం విచార కరమ న్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రైతు సంఘం అద్యక్షులు రావుల జగన్నా దరెడ్డి, మండల యూత అధ్యక్షులు కుమ్మరి రాజు, పాయం సతీష్, జబ్బా అశోక్, ముక్తి రామకృష్ణ, వేములపల్లి సాగర్, కొండపల్లి



కోటయ్య, గొట్టపర్తి గోపి, భూక్యా వీరన్న, ఎండి రియాజ్, మోతీలాల్ పాల్గొన్నారు.




## టిజెఎఫ్ జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 11*



ఖమ్మంలో 18న జరిగే టిజెఎఫ్ మహాసభకు సంబందించిన పోస్టర్‌ను ఆదివారం కారేపల్లిలో ఆ సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ అద్యక్షులు ఎస్ ప్రేమ్‌చంద్, ఉపాధ్యక్షులు మెరుగు కృష్ణ, సహాయ కార్యదర్శి భీమవరపు శ్రీనివాస్, అక్కిశెట్టి రవితేజ, చింతల వసంతరావు, లక్ష్మణాచారి, నరసింహారావు, గోవిందాచారి, పగడాల నాగేశ్వరరావు, పమ్మి రాజు, కందుల ప్రసాద్, బయ్యా నాగేశ్వరరావు, అదెర్ల శంకర్, ధారావత్ కళ్యాణ్, భూక్యా భాషా పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే దేశం

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర**

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు11 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌తోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌నాయకులు ఆమెకు పూలబోకే అందచేసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఇందిర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు లబ్ధి చేకూరి ందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, 108సేవలు, ఉచిత విదునయత్ అందించిన ఘనత కాంగ్రెస్‌పార్టీదేనని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ సామాన్యుని నడ్డివిరుస్తుందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అభివృద్ధి పేరుతో కొన్నివేలకోట్లను తన కుటుంబ ఖజానాలో వేసుకున్నాడని మండిపడ్డారు. కుడిచేత ఉచిత పథకాలను ఇచ్చివిచ్చల విడిగా మద్యంషాపులు నెలకొల్పి నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ఎడమచేతితో ప్రజల సొమ్మును లాక్కుంటున్నాడని ఎద్దేవాచేశారు. రాబోయే రోజులలో ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి పట్టంకట్టి రెండు ప్రభుత్వాలకు గుణపాఠం నేర్పుతారని అన్నారు. అదేవిధంగా తనపై నమ్మకంతో తనకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించిన కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియామ్మకు, రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిలకు, సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్‌చందర్‌రెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, ఘన్‌పూర్,చిల్పూర్ మండల అధ్యక్షులుజూలుకుంట్ల శిరీషరెడ్డి, గడ్డమీది సురేష్, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల నాయకులు కోరుకొప్పుల మహేందర్, సింగపురం వెంకటయ్య, నాగయ్య, నియోజకవర్గ సోషల్‌మీడియా ఇన్‌చార్జి రడపాక రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆఫ్‌జనగామ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థికి ఆర్థికసాయం

*జనగామ టౌన్, డిసెంబరు11 ప్రభాతవార్త :*

మా క్లబ్ మెంబర్ లయన్ నాథాని రాధకిషన్ జన్మదినం సందర్భంగా క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ విభాగం సెకండ్ ఇయర్ విద్యార్థి మణిద్వీప్‌కు రూ.5100లను వారి అబ్బాయి చేతుల మీదుగా అందించినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కూతటి ఉప్పలయ్య తెలిపారు.. అలాగే జన్మదినం సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ లైజన్ ఆఫీసర్ లయన్ కృష్ణజీవన్ బజాజ్, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ లయన్ శ్రీరాం శ్రీనివాస్, లయన్ కాసాల సంతోష్‌కుమార్, బొంతపల్లి నాగరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమం నిర్వహించిన లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ వారిని వార్డుకౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు దంపతులు అభినందించారు.

## యాదవుల హక్కులు పరిష్కరించాలి

*జనగామ రూరల్, డిసెంబరు11 ప్రభాతవార్త :*




జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి చేపట్టిన మహాపాదయాత్ర ఆదివారం జనగామ జిల్లాకు చేరుకుంది. ఈసందర్భంగా జనగామ మండలం యశ్వంతాపూర్ లోని ఎల్లమ్మ గుడినుంచి పెంబర్తివరకు ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి నాయకుడు రాములు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20శాతం ఉన్న యాదవులకు కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని, ఎస్ఎన్‌టి రిజర్వేషన్లు పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించని యెడల పెద్దఎత్తున అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్,రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వేణు యాదవ్, జనగామ జిల్లా అధనయక్షుడు తాటికొండ వెంకటేశ్ యాదవ్ తదితరుల పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సింగపురం ఇందిర

*రఘునాథపల్లి, డిసెంబరు11 ప్రభాతవార్త :*



మడికొండ రెడ్డి సంక్షేమసంఘం కన్వెన్షన్‌హాల్‌లో ఆదివారం రఘునాథపల్లి మండలకాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆలూరి రవీందర్‌రెడ్డి ద్వితీయ పుత్రుడు శివతేజరెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, రఘునాథపల్లి మండల ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, చిల్పూరు మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, ఎంపీటీసీలు రచ్చ సోమనాథం, అల్లిబిల్లికృష్ణ, సోషల్‌మీడియా ఇన్‌చార్జి రడపాక రాజ్‌కుమార్, గుగులోతు కొమురెల్లి, తోటకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## పాండుక్రిష్ణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

*దేవరుప్పుల, డిసెంబరు11 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన శ్రీసాయిప్రశాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ తోటకూరి పాండుక్రిష్ణ తల్లి తోటకూరి లక్ష్మమ్మ(80) ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింతరవి, గ్రామపార్టీ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. .

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

*కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 11*



సింగరేణి మండలం వెంకటయాతండాలో బానోతు బాలు గురుస్వామి ఆద్వర్యంలో అయ్యప్పస్వాములు 41 రోజులు దీక్ష ముగించుకుని వెళుతున్న క్రమంలో ఆదివారం జరిగిన ఇరుముడి కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెరాస అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రదాన కార్యదర్శి అజ్మీర వీరన్న, ఎంపిటిసి పెదబోయిన ఉమాశంకర్,సర్పంచ్ బానోతు కుమార్, సొసైటీ డైరక్టర్ అడ్డగోడ అయిలయ్య, బానోతు రాందాస్,యూత్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రబెల్లి రఘు, బానోతు కోటి, గ్రామశాఖ అధ్యక్షులు వాంకుడోతు కరణ్‌సింగ్, బానోతు బాస్కర్‌నాయక్, బానోతు సక్రు పాల్గొని అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు.

## కేసీఆర్ కిట్టు అందచేసిన ఎమ్మెల్యే రాజయ్య

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు11 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మండలంలోని తాటికొండ గ్రామానికిచెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు స్టేషన్‌ఘన్‌పూర్ మండల సోషల్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక ప్రశాంత్-అలౌకిక దంపతుల పాపకు ఆదివారం ట్రీట్మెంట్ చేసి కేసీఆర్ కిట్టు అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పేరిట 1,116రూపాయలు, అలాగే బాలింతలకు కేసీఆర్ కిట్టు అందచేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగరబోయిన శ్రీరాములు, నియోజకవర్గ యూత్ ఇన్‌చార్జి మారేపల్లి ప్రసాద్, మండల నాయకులు జోగు కుమార్, జోగు వసంత, పొన్నంలక్ష్మణ్‌గౌడ్, జోగు రాజు పాల్గొన్నారు.




## కల్లూరులో సమాచార హక్కు చట్టంకు తూట్లు

**కల్లూరు, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)**

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిది. పాలనలో పారదర్శకత పెంచి, అవినీతి అక్రమాల నిర్మూలనకు బీజం వేసి, జవాబుదారీతనం పెంచేందుకు ఈ చట్టం అమల్లోకి వచ్చింది. సుమారుగా 15 సంవత్సరాలు క్రితం ప్రభుత్వం సమాచార కమీషన్ ప్రజలక అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు సమాచారం ఇవ్వడంతో కనీసం కార్యాలయాలకు సమాచార హక్కు చట్టం బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాలకు సమాచార హక్కు చట్టం బోర్డులే లేవు. బోర్డులు ఏర్పాటు చేయడంలో ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీని వలన ప్రజలు సమాచార హక్కు చట్టం దరఖాస్తులు ఎవరికి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో తికమకలో ఉన్నారు. ప్రజలు వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తులు చేస్తే నెల రోజులలోపు సమాచారం ఇవ్వాల్సి ఉన్నా ఏదో ఒక వంకతో దరఖాస్తులను తీసి పంపించడం లేదా సమాచారం లేదని చెప్పడం సమాచారానికి ఇన్ని పేజీలు అంటూ రుసుము వసూలు చేయడం జరుగుతుంది. కల్లూరు మండలంలోని కొన్ని కార్యాలయాల్లో రెండు మూడు నెలలైనా కూడా గడిచిన సమాచారం ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నవి. జిల్లా పాలనాధికారులు తమ జిల్లా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాలలో కూడా సమాచార హక్కు చట్టం అమలుతీరు మీద చర్చించిన ఆనవాళ్ళు కూడా లేదు. ఈ చట్టం పకట్బంధీగా అమలయ్యేలా ప్రభుత్వం రాష్ట్ర కమీషన్ స్పందించి చట్టం పారదర్శకంగా అమలుచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రజలకు చట్టం పట్ల అవగాహన, శిక్షణ కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## వారాబంధీపై సాగుకు సాగర్ నీరు

**కల్లూరు, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)**

కల్లూరు మండల పరిధిలోని యాసంగి వరి పంట సాగుకు డిసెంబర్ 15వ తేదీ నుండి ఏప్రిల్ 23 వరకు 8 విడతలుగా సాగర్ నీరును అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని కల్లూరు ఎన్ఎస్పి ఈఈ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయకట్టు పరిధిలోని 33 వేల 700 ఎకరాల్లో పంట సాగవుతుందని పంట సాగుకు విడతల వారీగా సాగు నీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధమైనట్లు ఈఈ తెలిపారు. సాగునీరు పొదుపుగా వాడుకునేందుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నీరు వృథా చేయరాదని పొదుపుగా వాడుకోవాలని ఆయకట్టు పరిధిలో రైతులకు అవగాహన సదస్సులకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయమై రైతులు సహకరించాలని కోరారు.



## మాలలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

### వీసిక్స్, వెలుగు చైర్మన్ వివేక్, రిటైర్డ్ ఐఏఎస్ మురళీ

**సత్తుపల్లి, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):**

మాలలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని వి6 , వెలుగు చైర్మన్ జి. వివేక్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎ. మురళీ లు అన్నారు. సత్తుపల్లి సమీపంలోని కొత్తూరు ఉమా మహేశ్వరరావు తోటలో ఆదివారం మాలల ఆత్మీయ కలయిక జరిగింది. ఈ కార్యక్రమంలో వారు వీడియో కాన్ఫరెన్స్ కాల్లో మాట్లాడుతూ మాలలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సత్తుపల్లి మాల మహానాడు సీనియర్ సిటిజన్ పిల్లి సర్వేశ్వరరావు మాట్లాడుతూ 1984లో తాను మొదలు పెట్టిన మాల మహానాడు కార్యక్రమం నేటికి తెలుగు రాష్ట్రాలలో కొనసాగడం చాలా సంతోషంగా ఉందన్నారు. మాలమహానాడు ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి పీవీ రావును కలిసి నడిచామని తన జ్ఞాపకాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. అలాగే మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, డాక్టర్ మట్టా దయానంద్ ఆయనతోపాటు టిపిసిసి అధికార ప్రతినిధి కోటూరు మానవతారాయ్, పే బ్యాక్ టూ సొసైటీ ఫౌండర్ జంగం లక్ష్మణ్, మాల మహానాడు నాయకులు గొంతేటి వీరభద్రం, మత్త మాల ప్రసాద్, కవులు, రచయితలు, జర్నలిస్టులు, ఉపాధ్యాయ సంఘాల వారు మాట్లాడుతూ ఎటువంటి సందర్భాలలోనైనా సమస్యలు ఎదుర్కొనేందుకు మాలలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. పేద మాల విద్యార్థులకు ఆర్థికంగాను, విద్యారంగంలోనూ తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు తోడ్పాటునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐజేయు జర్నలిస్టు యూనియన్ డివిజన్ నాయకులు బివి. రామారావు, పిల్లి సురేష్,పీఆర్టీయు రాష్ట్ర నాయకులు పిల్లి మల్లిఖార్జున్, రామకృష్ణ, చిరంజీవి, గురవయ్య, విజయ్, రాము, ఆనంద్,, చందు, కామేశ్వరరావు, లాయర్ సుదర్శన్, ఏషియా, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి ఆడపిల్లకు చిరు కానుక ' కళ్యాణ లక్ష్మీ '

### ఇంటింటికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లలకు వివాహానికి ఆర్థికంగా చేయూతనందించే కళ్యాణ లక్ష్మీ పథకం చిరకానుకగా ముఖ్య మంత్రి కేసీఆర్ అందిస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. పట్టణ మరియు గ్రామాలలో నివశించే నిరుపేద కుటుంబాలకు అందిస్తున్నటువంటి ఈ బృహోత్తర పథకం ఆడ పడుచులకు వరం లాంటిదని, ఈ కానుకతో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన సొంత ఖర్చుతో చీరలను కానుకగా అందిస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారు. వేంసూరు మండలంలోని వేంసూరు, బీరాపల్లి, కల్లూరుగూడెం, మర్లపా డు,రాజుపాలెం, తదితర గ్రామాలలో ఆదివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కళ్యాణ లక్ష్మీ పథకం తో పాటు షాదీ ముబారక్ మరియు సీఎం సహాయ నిధి కింద మంజూరైనటువంటి చెక్కులను పైన తెలిపిన గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేయడం జరిగింది. ఈ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో సాహసోపేతంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంజూరైనటువంటి పథకాలను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న సీఎం కేసీఆర్ను ఆశీర్వదించి ఆదరించాలని కోరారు. పై గ్రామాలలో చెక్కులు పంపిణీ చేసేందుకు వెళ్లినటువంటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ప్రజలు ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప గుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ ముజాహుద్దీన్, ఎండివో వీరేశం, సీఐ హనోక్, ఎస్ఐ సురేష్, ఆయా గ్రామాల సర్పంచ్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్లో సత్తా చాటిన విద్యార్థులు

**కల్లూరు, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 9 నుండి 11 తేదీలలో




సిరిసిల్లలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్లో తెలుగు మీడియం నందు కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ద్వితీయ స్థానం లభించింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఏ. నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రామారావు, మోహన్, రాఘవయ్య, అప్పారావు, నాగేంద్రం, రాజయ్య, పురుషోత్తంతో పాటు పలువురు ఆ పాఠశాల ఉపాధ్యాయులను పలువురు అభినందించారు.

## లంకపల్లి ఎంపిటిసి శ్యామలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి, డిసెంబర్ 11, (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని లంకపల్లి ఎంపిటిసి సభ్యురాలు శ్యామలను



సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం ఆశీర్వదించారు. ఎంపిటిసి శ్యామల వివాహం ఈ నెల 14వ తేదీన జరుగుతుండగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముందస్తుగా శ్యామలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి మాజీ సర్పంచ్ మాచినేని కృష్ణయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, కొప్పుల గోవిందరావు, కొనకాల వెంకటస్వామి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**తల్లాడ, (ప్రభాతవార్త), డిసెంబర్ 11**

తల్లాడలోని జివిఆర్ గార్డెన్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో నూతన వధూవరులు రఫీ-సుల్తానాలను పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అసోసియేషన్ నాయకులు షేక్ హమీద్, టి బాబు, కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు షేక్ జమాల్, జర్నలిస్టులు ఎండి బహదూర్, కే సురేందర్రెడ్డి, సీతారాములు, ఎం అప్పిరెడ్డి, పైడిపల్లి జగన్, షేక్ షఫీ, షరాబు మణికంఠ, వెంకటరెడి ఆశీర్వదించారు.



# రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డిలకు ఘన సన్మానం

**గోపాల్‌రెడ్డి నాయకత్వంలో ఇల్లందు గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం**

**రాంరెడ్డి సోదరులకు రాష్ట్రస్థాయి పదవులు వరించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం**



**కామేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం పాతలింగాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ కో ఆర్డినేటర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డిలకు టీపీసీసీ కమిటీలో రాష్ట్ర స్థాయి పదవులు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి సేవలను కొనియాడారు. పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ... రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బూత్ స్థాయి నుండి కమిటీలను వేసుకొని బూతుకి 25మంది చొప్పున కాంగ్రెస్ కార్యకర్తలను తయారుచేసి, 10బూతులకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి ఇన్‌చార్జీలను నియమించి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఇల్లందు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో పార్టీని గెలిపించాలని, అందరి కార్యకర్తల అభిప్రాయం మేరకు అభ్యర్థి ఎంపిక ఉంటుందని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఏఐసీసీ జంబో కమిటీలో అందరికి సముచిత స్థానం కల్పించి పదవులు పొందిన వారు ఉత్సాహంతో పనిచేయాలని కోరారు. ఏఐసీసీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముచ్చర్ల గ్రామ వార్డు మెంబర్ ,టీఆర్ఎస్ నాయకులు కోలా వెంకటేశ్వర్లుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, కామేపల్లి సుజాతనగర్, టేకులపల్లి, ఇల్లందు రూరల్ మండలాల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, చింతలపూడి శేఖర్, గుండా నర్సింహారావు, పులి సైదులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, కామేపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు సూరపనేని వెంకట్‌రెడ్డి, ఎస్‌కె జానీ, డాక్టర్ భూక్యా రామచంద్రనాయక్, డాక్టర్ జి.రవి, చీమల వెంకటేశ్వర్లు, రెడ్యానాయక్, మాజీ మండల అధ్యక్షులు పోశం వెంకటేశ్వర్లు, కామేపల్లి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవెండ్ల రామకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు వరికొల్లు సైదులు, మండల కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలునాయక్, గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు వెంకటనర్సయ్య, బండి నర్సింహారావు, చామంతుల విశ్వనాథం, కిన్నెర నాగయ్య, కోలా వెంకటేశ్వర్లు, వనం నాగేశ్వరరావు, దాసరి శ్రీను, మొగిలి శ్రీను, జక్కంపూడి వెంకటేశ్వర్లు, గాడిపల్లి నర్సయ్య, గోరేపాటి శ్రీను, భూక్యా మోహన్, సపావట్ రమేష్, కామేపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, దొడ్డ వేణు, గాడేపల్లి సైదులు , మాలోత్ ప్రేమ్‌కుమార్, లావుడ్యా వినోద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## టీఆర్ఎస్ మండల కార్యదర్శికి ఎమ్మెల్యే కందాళ పరామర్శ



**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్**

ఇటీవల అనారోగ్య బారిన పడిన టీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నల్లపునేని భాస్కర్‌రావుని ఆయన స్వగృహంలో పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సీఆర్పీ మోహన్‌కు టీపీటీఎఫ్ ఆర్థిక సాయం అందజేత

**కామేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న కామేపల్లి క్లస్టర్ సీఆర్పీ గుగులోత్ మోహన్‌ను టీపీటీఎఫ్ మండల బాధ్యులు, జిల్లా బాధ్యులు ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కొలుకోవాలని వారు ఆకాంక్షించారు. రూ.10వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.శ్యాంసుందర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.విద్యాసాగర్, మున్వర్ ఆహ్మద్, రత్నకిరణ్ దంపతులు, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మస్జీద్ ప్రారంభం

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 11, ప్రభాతవార్త ః** సర్వమతాలకు ప్రాధాన్యతనిసూనత ముస్లీం మైనార్టీల అభ్యున్నతికై శాయశక్తులా కృషి చేస్తారని డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల్ కృష్ణ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోఇన కొక్కిరేణి గ్రామంలో ముస్లీం మైనార్టీలు నూతనంగా నిర్మించిన ఈద్గా మస్జీద్‌ను ఆదివారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.... తెలంగాన రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముస్లీం మైనార్టీల అభివృద్ధికి తోడ్పాటునిస్తూ రంజాన్ తోఫా, హాజ్ యాత్రకు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. కాగా తొలుత ప్రారంభం అనంతరంం పవిత్రఖురాన్ శ్లోకాలను స్తుతించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంటా నిర్మలకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్, ముస్లీం పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహసభల వాల్‌పోస్టర్‌ల ఆవిష్కరణ



**నేలకొండపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్తః** ఈ నెల 29వ తేదీన ఖమ్మం నగరంలో జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహసభలను జయప్రదం చేయాలని కోరుతూ నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ఆదివారం నాచేపల్లి గ్రామం నందు మహసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కూరపాటి ప్రసాదు, పొన్నం శివరాజు, దేవరాజు, దేవసహయం తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుని మృతి

**కామేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి... బత్తుల రామకృష్ణ(22) కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపం చెంది గత నెల 28న, పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య మౌనిక స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాపునత చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ జడ్.ఆదినారాయణ ఆదివారం తెలిపారు.

## యువజన కాంగ్రెస్ నాయకులు బత్తుల రామకృష్ణ మృతి తీరని లోటు



**కామేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు బత్తుల రామకృష్ణ మరణ వార్తను తెలుసుకుని రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ఆదివారం మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు. రామకృష్ణ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి, మాజీ వైఎస్ ఎంపీపీ రాయల భాస్కర్‌రావు, సర్పంచ్ నిక్కిలి కళావతి, మాజీ ఉప సర్పంచ్ చల్లా శ్రీరాములు, దేవుండ్ల సీతారాములు, దేవుండ్ల నాగేశ్వరరావు, కోల వెంకటేశ్వర్లు, వనం నాగేశ్వరరావు, దాసరి శ్రీను, గాడిపెల్లి నర్సయ్య, బత్తుల ఉపేందర్, గుండ్ల సైమన్, వార్డు మెంబర్ చల్లా ఉపేందర్, కొరివి యాలాద్రి, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, లావుడ్యా వినోద్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కందాళ



**నేలకొండపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్తః** నేలకొండపల్లి మండలంలోని వివిద గ్రామాలలో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందంరెడ్డి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో జరిగిన శుభకార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. తొలుత అనాసాగరం గ్రామంకు చెందిన నున్నా జనార్ధనరావు-రమణమ్మ దంపతుల కుమారుడు ఉపేందర్ వివాహ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆశీర్వదించారు. అలాగే, నేలకొండపల్లిలోని వాసవిభవన్ నందు అర్వపల్లి బోసు, కల్పన దంపతుల కుమార్తె నిశ్చితార్ధ వేడుకలలో ఆయన పాల్గొని ఆశీర్వదించారు. అంతేకాక, గ్రామంకు చెందిన పిట్టల నర్సింహరావు కుమారుడి వివాహ వేడుకకు ఆయన హజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతు సమన్వ య సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, నేలకొండపల్లి, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్‌లు శీలం వెంకటలక్ష్మీ, మేళ్ళచెరువు అరుణ, నేలకొండపల్లి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆపషన్ మెంబర్ ఎండి వాజిద్, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, గడ్డం

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



**కామేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 38వ,రోజు ఆదివారం కామేపల్లి పీఠం గురుస్వాములు తంగిళ్ళపల్లి తిరుపతయ్యస్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, భాగం రామారావు స్వామి, కన్నమాల రాంబాబు స్వామి, కామ వెంకటేశ్వర్లుస్వామి, గొట్టం మురళిస్వామిల ఆధ్వర్యంలో తాళ్ళగూడెం సర్పంచ్ లకావత్ సునీత, మంగీలాల్ దంపతులు వారి పిల్లలు ప్రణీత, దినేష్‌లు వారి కుటుంబ సభ్యులు అయ్యప్పస్వామి వారి పడి పూజా కార్యక్రమం నిర్వహించి స్వాములకు అన్నదానం చేశారు. ఈ పడిపూజా కార్యక్రమంలో తాతా నరేష్‌స్వామి, దుపంటి ఉపేందర్‌స్వామి, హీరాలాల్ స్వామి, భాస్కం స్వామి, నవీన్‌స్వామి, రవి స్వామి, పాల్గొని పూజలు నిర్వహించారు.

# అయ్యప్ప ఆశీస్సులు అందరిపై ఉండాలి

**-మణుగూరులో అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా**



*మణుగూరు, (ప్రభాతవార్త), డిసెంబర్11:*
ప్రజలందరిపై అయ్యప్పస్వామి ఆశీస్సులు ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం సమితి సింగారం గ్రామంలోని శ్రీకోదండరామాలయం, మణుగూరు పట్టణంలోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అయ్యప్ప స్వామి మాలదారులు శబరిమల అయ్యప్పస్వామి దర్శనం చేసుకుని, మొక్కులు చెల్లించుకోని క్షేమంగా తిరిగిరావాలని కోరారు. తొలుత ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప మాలదారులకు పూలమాల వేసి ఆశీర్వాదం తీసుకున్నారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, జి.కోటేశ్వరరావు, ప్రభుదాసు, రవిప్రసాద్, బర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి, డిసెంబర్ 11, (ప్రభాతవార్త):*



అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఓ నిరుపేద కుటుంబాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వేంసూరు మండలం, కల్లూరుగూడెం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొరపోలు రాములు ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆ కుటుంబాన్ని పరామర్శించి అగ్ని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా బాధిత కుటుంబం ఇల్లు కట్టుకునేందుకు సహాయం ఇప్పిస్తామని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పగట్ల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ రాసూరి గంగ రాజు, ఎంపిటీసీ జి.శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల ఎస్సీసెల్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పలువురు పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్



*మణుగూరు, (ప్రభాతవార్త), డిసెంబర్11:*
క్రీడలకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలంలోని వాసవి నగర్ గిరిజన భవన్లో ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్-2022 కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుందన్నారు. క్రీడాకారులు నూతనోత్తేజంతో క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. క్రీడాకారులు ఎంచుకున్న క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థినుల భయాన్ని పోగొట్టి వారిలో ధైర్యం నింపేందుకు ప్రభుత్వం వారికి ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.





## మావోయిస్టు పార్టీది ముగిసిన అధ్యాయం : ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 11 - (ప్రభాతవార్త):*



తెలంగాణలో నిషేధిత మావోయిస్టు పార్టీకి ప్రజల మద్దతు పూర్తిగా కోల్పోయిందని, మావోయిస్టు పార్టీ అధ్యాయం ముగిసిపోయిందని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. మావోయిస్టుల అభివృద్ధి నిరోధకులుగా మారి వారి సంఘ విద్రోహ చర్యలను పరిరక్షించుకోవడానికి ఆదివాసులను పావులుగా వాడుకుంటు ఛత్తీస్గఢ్ అడవుల్లో తలదాచుకుంటున్నారని అన్నారు. మావోయిస్టు నాయకులు ఆదివాసీలపై పాల్పడుతున్న దౌర్జన్యాలను గ్రహించిన ప్రజలు మావోయిస్టు పార్టీకి సహకరించడం లేదని, ఛత్తీస్గఢ్లోని తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టులు నిర్వహించే మీటింగ్లకు తెలంగాణ గ్రామాల నుంచి ప్రజలు ఎవరూ హాజరుకాకుండా తిరస్కరించడం జరిగిందని అన్నారు. గత వారం మావోయిస్టు పార్టీ పీఎల్జీఏ ఆవిర్భావ వారోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని పెద్ద ఎత్తున కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రచారం చేసినా, ఎలాంటి కార్యక్రమాలు చేయలేక ప్రజల సహకారం కోల్పోయి భంగపడ్డారని అన్నారు. మావోయిస్టు పార్టీ నాయకులు పాల్పడే చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. తెలంగాన రాష్ట్రంలో మావోయిస్టు పార్టీది ముగిసిపోయిన అధ్యాయం అని వివరించారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స ర్యాలీని పరిశీలించిన జీఎం పర్సనల్

*కొత్తగూడెం, డిసెంబర్ 11 - (ప్రభాతవార్త):*
భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ ర్యాలీ నాల్గవ రోజు కార్యక్రమాలనుజీఎం పర్సనల్ బసవయ్య పరిశీలించారు. అసూయ, ద్వేశం, స్వార్థం లేకుండా సత్ప్రవర్తనతో మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు. ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న ర్యాలీని ఆయన పరిశీలించి వారితో మాట్లాడారు. అనంతరం స్కౌట్ జెండాను ఎగురవేశారు. 6వ సింగరేణి డిస్ట్రిక్ట్ ర్యాలీని కొత్తగూడెంలో నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు., విద్యార్థులు, పిల్లల్లో మంచి అలవాట్లు పొందడానికి, క్రమశిక్షణ అలవర్చుకోవడానికి, లీడర్లుగా తయారవడానికి ఈ క్యాంపు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సుశీల్ కుమార్, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ భాస్కర్, ఏఎస్ఓసీ సాయినిరంజన్, వెంకటస్వామి, కొమరయ్య, ఏరియా రోవర్ స్కౌట్ లీడర్లు, స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.




వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను. అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్ సెల్ : 8008003364
బ్యూరో చీఫ్ సెల్ : 9059102555